

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఉమ్మడి నల్లగొండ జిల్లా
ADVT Feature
పేజీలు : 8 | బుధవారం 16 ఆగస్టు 2023 | ప్రత్యేక అనుబంధం



ఆలేరు అభివృద్ధి ప్రదాత
సునీతమ్మ



- ఆలేరు అబివృద్ధి ప్రదాత సునీతమ్మ
- మహిళ అభివృద్ధికి చొరవ
- ఒంటరి మహిళలకు పెన్షన్ ,డయాలసిస్ సెంటర్ ఏర్పాటు ఆమె చలవే

ప్రత్యేక రాష్ట మలి దశ ఉద్యమంలో ఉధృత పోరాటాలు నిర్వహించి సాకరమైన రాష్టంలో తన ప్రాంతం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకురాలు గోంగిడి సునీత మహేందర్ రెడ్డి భర్త రాజకీయాల్లో బిజీగా ఉన్నా తాను ఉద్యోగం చేస్తూ కుటుంబంను నడిపించింది.అసలు రాజకీయాలు అంటేనే ఇష్టపడని ఆమె భర్త ఒత్తిడి మేరకు రాజకీయాల్లోకి వచ్చింది .ఉద్యమ పార్టీగా 2001లో ప్రారంభమైన టీఆర్ఎస్ నుండి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీగా ఆమెకు ఏ మాత్రం పరిచయం లేని యాదగిరిగుట్ట పట్టణం నుండి గెలుపొంది ఎంపీపీగా ఎన్నికయ్యింది .ఆనాటినుండి ఓ వైపు రాజకీయాలను ,మరోవైపు ప్రజల బాగోగులు చూసుకుంటూ ముందుకు కదిలి,మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని ఆలేరు నియోజకవర్గంలో రగిల్చింది.రాష్టం ఏర్పడ్డాక ఆలేరు నియోజకవర్గం కు తొలి ఎమ్మెల్యేగా ఎన్నికై తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఆరుట్ల కమలా దేవి వారసురాలిగా నిలిచింది.ఆమే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.అభిమానులు ముద్దుగా పిలుచుకొనే ఆలేరు ఆడపడుచు సునీతమ్మ

నవతెలంగాణ- యాదగిరిగుట్ట

మిగతా 2లో



ఆలేరు అభివృద్ధి ప్రదాత సునీతమ్మ

- అన్ని రంగాల అభివృద్ధికి అందలం
- మహిళ ల అభివృద్ధికి చొరవ
- ఒంటరి మహిళలకు పెన్షన్ ,డయాలసిస్ సెంటర్ ఏర్పాటు ఆమె చలవే

నవతెలంగాణ- యాదగిరిగుట్ట

ప్రత్యేక రాష్ట మలి దశ ఉద్యమం లో ఉధృత పోరాటాలు నిర్వహించి సాకరమైన రాష్టంలో తన ప్రాంతం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. భర్త రాజకీయాల్లో బిజీగా ఉన్నా తాను ఉద్యోగం చేస్తూ కుటుంబంను నడిపించింది.అసలు





రాజకీయాలు అంటేనే ఇష్టపడని ఆమె భర్త ఒత్తిడి మేరకు రాజకీయాల్లోకి వచ్చింది .ఉద్యమ పార్టీగా 2001లో ప్రారంభమైన టీఆర్ఎస్ నుండి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీగా ఆమెకు ఏ మాత్రం పరిచయం లేని యాదగిరిగుట్ట పట్టణం నుండి గెలుపొంది ఎంపీపీగా ఎన్నికయ్యింది .ఆనాటినుండి ఓ వైపు రాజకీయాలను ,మరోవైపు ప్రజల బాగోగులు చూసుకుంటూ ముందుకు కదిలి,మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని ఆలేరు నియోజకవర్గంలో రగిల్చింది.రాష్ట్రం ఏర్పడ్డాక ఆలేరు నియోజకవర్గంకు తొలి ఎమ్మెల్యేగా ఎన్నికై తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఆరుట్ల కమలా దేవి వారసురాలిగా నిలిచింది.ఆమే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.అభిమానులు ముద్దుగా పిలుచుకొనే ఆలేరు ఆడపడుచు సునీతమ్మ.

2001లో ఎంపీపీగా ఎన్నికైనఅప్పటినుండి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిని దగ్గర నుండి చూసిన వారికి ఆమెలో ఒక ఖచ్చితమైన దృక్పథం కనిపిస్తుంది. ఏదైనా పని చేయాలని భావిస్తే మధ్యలో విడిచిపెట్టడం ఆమెకు అసలు నచ్చదు.ఎంపీపీగా ఎన్నిక కాగానే మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసింది.వాటిద్వారా మహిళ లు ఆర్థికంగా వృద్ధి చెందేందుకు సీరియస్‌గా కృషిచేసింది. వారిలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించింది. అప్పుడు నెలకొల్పిన సెంటర్లు ఇప్పటికి నడుస్తున్నాయి. అనంతరం 2006 లో సొంత గ్రామం వంగపల్లి కి సర్పంచ్‌గా ఎన్నికై గ్రామాన్ని స్వచ్ఛత వైపు నడిపించింది.అభివృద్ధి పనులను వేగవంతం చేసి మంచి పేరు తెచ్చుకుంది .2009లో ప్రారంభమైన మలిదశ తెలంగాణ పోరు ఆలేరు పల్లె పల్లెల్లో మారుమ్రోగడానికి గొంగిడి దంపతుల ప్రత్యేకమైన పోరాట కార్యక్రమాలే ప్రధాన కారణం .వీటితోపాటు ఉద్యమకాలంలో కేసీఆర్ అప్పగించిన ఉద్యమ పనులతో పాటు, అప్పుడు రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికల్లో ఏ బాధ్యతను అప్పగించినా దిగ్విజయంగా పూర్తి చేయడం ఆమెకు అలవాటుగా మారింది.అందుకే ఏపనైనా పట్టుపడితే పూర్తి చేసే దాకా వదలని తత్వం ఉన్నందునే



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమెను తన సొంత కూతురుగా చూసుకుంటారనే పేరుంది.

ఒంటరి మహిళలకు పెన్షన్ ,డయాలసిస్ సెంటర్ ఏర్పాటు, గుట్ట నిర్వసితులకు న్యాయం

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడగానే ముందుగా యాదాద్రి టెంపుల్ అభివృద్ధిని తీసుకుంది .దీంతో ఒకవైపు సంతోషం ఉన్న మరో వైపు నిర్వాసితులకు న్యాయం చేయాలి కదా అనే భావం ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి ఉండేది. దీంతో నిర్వాసితులకు న్యాయం చేయడానికి వీలు చిక్కినప్పుడల్లా వారి సమస్యల్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి పనిచేసేది. గుట్ట మెయిన్ రోడ్డు విస్తరణతో పాటు టెంపుల్ చుట్టూ చేపట్టే రింగ్ రోడ్డు నిర్వాసిత సమస్యల పరిష్కారంపై నిరంతరం అధికారులతో మాట్లాడేవారు.రింగ్ రోడ్డు150 ఫీట్ లతో చేపడితే, నిర్వాసితులకు నష్టపరిహారంతో పాటు ఇంటికి ఇల్లు భూమికి భూమి ఇప్పించేలా కృషి చేశారు.ముందుగా కొంత మంది ఒప్పుకోకపోయినా ఒక్కొక్కరిని కన్విన్స్ చేసి ఒప్పించడంలో సఫలీకృతులయ్యారు.ఆ సమస్య అయిపోగానే మెయిన్ రోడ్డు నిర్వాసితుల సమస్య వచ్చి పడింది .150 ఫీట్ల కు సీఎం ప్రతిపాదించగా స్థానికులు 100ఫీట్లు చేయాలని పట్టుబట్టారు.దీంతో 120 ఫీట్ల కు ఆ రోడ్డును వెడల్పు చేయడానికి సీఎంని ఒప్పించింది.కానీ నిర్వాసితులను ఒప్పించే బాధ్యతను ముఖ్యమంత్రి ఆమె పైనే పెట్టడంతో, నిర్వాసితులకు న్యాయం,సీఎంకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం తీవ్రంగా శ్రమించింది. నిర్వాసితులు 100 ఫీట్లకే పరిమితం చేయాలన్న,వారికి తగిన నష్టపరిహారం పెంచడంతోపాటు ప్లాట్‌కు ప్లాట్,షాప్ కు షాప్ ఇప్పించి మెయిన్ రోడ్డును 120 ఫీట్లవెడల్పుకు అందరినీ ఒప్పించారు. దీంతోపాటు డయాలసిస్ సెంటర్ ఆలేరు నియోజకవర్గంలో ఏర్పాటు చేసేందుకు కూడా ఎమ్మెల్యే తీవ్రంగా శ్రమించారు .రాష్ట్రంలోని జిల్లా కేంద్రాల్లో లేని డయాలసిస్ సెంటర్‌ను ప్రభుత్వాన్ని ఒప్పించి నియోజకవర్గ కేంద్రానికి తెచ్చిన ఘనత ఆమెకే దక్కుతుంది .మంజూరు వచ్చిన ఏర్పాటుచేసేందుకు కూడా తీవ్ర కృషి చేశారు.తానే సొంతంగా 25 లక్షల వరకు ఖర్చు పెట్టుకుని,దాతలను వెతికి వారిని ఒప్పించారు. ప్రస్తుతం నియోజకవర్గంలోని డయాలసిస్ బాధితులకు హైదరాబాద్ వెళ్లే బాధలను తప్పించిన ఘనత ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి దంపతులదే. దీంతో పాటు రాష్ట వ్యాప్తంగా ఒంటరి మహిళలకు పెన్షన్ వచ్చేలా కృషి చేయడంలో ఆమెదే ప్రత్యేక కృషి.

భర్త అండతో కేసీఆర్ అభయంతో రాజకీయాల్లో ముందంజ

చదువుకునే రోజుల నుండి రాజకీయాలలో ఉన్న భర్త గొంగిడి మహేందర్ రెడ్డి అండతో ఉద్యమ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు అభయంతో సునీత మహేందర్ రెడ్డి ఆలేరు రాజకీయాల్లో తనదైన శైలీలో



ముందుకు వెళ్తున్నారు.పార్టీ పనులను ఎక్కువగా గొంగిడి మహేందర్ రెడ్డి చూసుకుంటున్నా ప్రభుత్వ పరంగా





సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా ఆమె ముందుండి చూసుకుంటుంది. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చే చెక్కులను ,ఎల్ ఓసీలను రాష్ట్రంలోనే అత్యధికంగా ఆలేరుకు వచ్చేలా చూడడంలో ఎమ్మెల్యే విజయవంతమైంది. దీంతో పాటు పార్టీ కార్యకర్తలకు ఎటువంటి కష్టం వచ్చినా వెంటనే స్పందించే తత్వం గొంగిడి సునీత మహేందర్ రెడ్డిది. ఉమ్మడి జిల్లా నుండి యాదాద్రి జిల్లా ఏర్పడ్డాక బీఆర్ఎస్ నుండి ప్రభుత్వ విప్ గా జిల్లా పార్టీకి పెద్ద దిక్కు ఉంటున్నారు.ప్రజల బాగోగులను,ప్రభుత్వ పథకాల అమలు ,వాటిని ప్రజలకు అందుతున్నాయా లేదా తెలుసుకోవడం తో పాటు ,సీఎం ఇచ్చిన ఆదేశాలను పక్కాగా అమలు చేస్తూ గొంగిడి సునీత మహేందరెడ్డి ప్రజా సేవ లో ముందుకు వేళ్తున్నారు. ఆలేరు సమగ్ర అభివృద్ధి పై ప్రణాళిక ఏర్పాటు చేసుకొని వాటి సాధన కోసం ముందుకు కదులుతున్న గొంగిడి సునీతమ్మకు నవతెలంగాణ తరపున హార్థిక జన్మదిన శుభాకాంక్షలు







ఎమ్మెల్యే హయాంలోనే మండలం అభివృద్ధి



మహేశ్వరం మహేందర్ రెడ్డి,వైస్ ఎంపీపీ,గుండాల

నవతెలంగాణ-గుండాల

ఆలేరు ఎమ్మెల్యే సునీతా మహేందర్ రెడ్డి హయాంలోనే మండలం అన్ని విధాలా అభివృద్ధి చెందుతున్నది.మారుమూల మండలంగా ఉండటం,మండలం అభివృద్ధికిఆమడ దూరంలో ఉంది.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం,ఆలేరు ఎమ్మెల్యే సునీతగెలుపొందడంతో ఆమె మండల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపి రూ.కోట్ల నిధులు మంజూరుచేయిస్తున్నారు.గతంతో చూస్తే ప్రస్తుతం మండలం అన్ని విధాలా అభివృద్ధి చెందుతున్నది.











నూతన గ్రామపంచాయతీతో గుర్తింపు

పాల అబ్బులు,సర్పంచ్,వంగాల

నవతెలంగాణ-గుండాల

ఎమ్మెల్యే చొరవతో మా ఊరు గ్రామపంచాయతీగా ఏర్పాటైంది.గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే పూర్తి సహకారంఅందిస్తుండటంతో రూ.20 లక్షలతో సర్వ హంగులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనం ప్రత్యేకఆకర్షణగా నిలిచింది.శ్మశాన వాటిక,సీసీ రోడ్లు లాంటి అభివృద్ధి పనులు పూర్తయ్యాయి.మండలంలోచిన్న గ్రామంగా ఉన్న మా ఊరు ఎమ్మెల్యే కృషితో నేడు గ్రామపంచాయతీగా మారి అభివృద్ధి చెందుతూ,పరిపాలన పరంగాప్రజలకు అన్ని సేవలు చేరువయ్యాయి.



రహదారుల నిర్మాణంతో మారిన రూపురేఖలు

ఎండీ ఖలీల్ జిల్లా కో ఆప్షన్ సభ్యులు,మండల పార్టీ అధ్యక్షుడు

నవతెలంగాణ-గుండాల

గ్రామాలకు వెళ్లేందుకు గతంలో రోడ్లు సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.రహదారుల అభివృద్ధితోనే రవాణా సదుపాయం మెరుగు పడటంతో పాటు త్వరగా అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే సునీత రహదారుల నిర్మాణానికి పెద్దపీట వేసి రూ.కోట్లలో నిధులు మంజూరు చేయించారు.సుద్దాల,పల్లెపహాడ్ గ్రామాల మధ్య బిక్కేరు వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించడంతో గుండాల,మోటకొండూర్,ఆత్మకూరు(ఎం) మండలాల మధ్య రాకపోకలు పెరిగి రూపురేఖలు మారడంతో ఈ ప్రాంతంలో రైతుల భూముల ధరలు కూడా బాగా పెరిగాయి.











నవతెలంగాణ











గొంగిడి సునీత రాజకీయ ప్రస్థానం

నవతెలంగాణ -ఆలేరు టౌన్



ఆలేరు శాసన సభ్యురాలు, రాష్ట్ర ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత రాష్ట్ర ప్రజలకు సుపరిచితురాలు, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తనకి ఏ బాధ్యత అప్పగించిన చాకచక్యంగా పూర్తి చేసి శభాష్ అనిపించుకుంటారు. ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా తన భర్త ఉద్యమ నేత టెస్కాబ్ రాష్ట్ర వైస్ చైర్మెన్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి సహకారంతో అంచలంచలుగా ఎదుగుతూ ఉన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం కోసం పనిచేసిన నాయకురాలుగా మంచి గుర్తింపు పొందింది. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని ప్రముఖ నేతలకు సుపరిచితురాలు. సునీతక్క అని గౌరవంగా పిలుచుకుంటారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వ విప్పుగా, రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్,విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్రంలోని ఇతర మంత్రులతో , జిల్లాలోని శాసనసభ్యులతో స్నేహ భావంతో మెదులుతున్నారు.

నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ రాజకీయ సామాజిక అంశాలలో ముందుంటారు. సాధారణ గృహిణిగా, ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగినిగా ఆమె ప్రయాణం ప్రారంభమైంది. ప్రత్యేక పరిస్థితులలో మొదటిసారిగా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేసి గెలుపొందారు. అనంతరం ఎంపీటీసీగా ఎన్నికై ఎంపీపీగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఎంపీపీగా ఉంటూనే తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సునీతను గుర్తిస్తూ జూన్ 2 తేదీ 2014లో రాష్ట్రం ఏర్పాటు కాగానే జరిగిన ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించారు. జరిగిన శాసనసభ ఎన్నికలలో ప్రత్యర్థి అభ్యర్థిపై 30 వేల పై చీలుకు ఓట్లతో అత్యధిక గెలుపొందారు. సీఎం కేసీఆర్ కు సన్నిహితంగా మెదులుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆడబిడ్డగా ముఖ్యమంత్రి కేసీఆర్ మండలాలు పొందారు. గడిచిన 8 సంవత్సరాల కాలంలో నియోజకవర్గం అభివృద్ధి కోసం పనిచేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుండి గోదావరి జల్లాలతో, నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో ప్రతి ఎకరాకు భూమి పే వరకు తన కృషి ఆగదంటారామే. నియోజకవర్గం లో దాదాపు మూడున్నర వేల కోట్ల రూపాయల వరకు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించి సాధారణ గృహిణిగా ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగినిగా పనిచేసిన ఆమె,.ర్త గొంగిడి మహేందర్ రెడ్డి ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి అడుగులు వేశారు. టిఆర్ఎస్ పార్టీలో మహిళా విభాగంరాష్ట్ర కార్యదర్శిగా సేవలు అందించారు. హిల్స్ స్వచ్ఛంద సంస్థ వికలాంగులకు ట్రై సైకిళ్లు మోటార్ సైకిల్ పంపిణీ చేశారు. రెండుసార్లు రాష్ట్ర ప్రభుత్వ విప్పు గా ప్రజలకు మరింత సేవ చేసేందుకు కృషి చేస్తున్నారు.

గొంగిడి దంపతుల కృషితోనే గ్రామాల అభివృద్ధి

- **జెడ్పీటీసీ తోటకూరి అనురాధ బీరయ్య**

నవతెలంగాణ -యాదగిరిగుట్టరూరల్



గొంగిడి దంపతుల కృషితోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని మంగళవారం తెలిపారు. గ్రామపంచాయతీ నిధులు, జడ్పీ ఫండ్స్ తో గ్రామాలలో మట్టి రోడ్డు లేకుండా అన్ని సిసి రోడ్లు ఏర్పాటు చేశారని కొనియాడారు. తెలంగాణ రాకముందు నీటి కోసం గ్రామాలలోని ప్రజలు ఎంతో కష్టాలు పడేవారు అని కానీ ఇప్పుడు మిషన్ భగీరథ పథకంతో ప్రతి ఇల్లు నీటి కష్టం లేకుండా చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రతి గ్రామంలోనూ పర్యటించి సమస్యలు తెలుసుకుని ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తున్నారని కొనియాడారు.

స్వచ్ఛమైన మంచి నూనెతోనే మెరుగైన ఆరోగ్యం

నవతెలంగాణ -ఆలేరుటౌన్



నూనె మిల్లులో పల్లి గింజలనుండి తీసిన స్వచ్ఛమైన మంచి నూనెతోనే ప్రతి ఒక్కరికి మెరుగైన ఆరోగ్యం సిద్ధిస్తుందని, రత్నమాల ఆయిల్ మిల్ ప్రొప్రైటర్, కే.శ్రీనివాస్ తెలిపారు. స్వచ్ఛత కలిగిన మంచి నూనెను మిల్లులో ప్రతిరోజు పట్టించి ప్రజలకు అందజేస్తామన్నారు. స్వచ్ఛమైన మంచి నూనె దొరకక దాదాపు 20 సంవత్సరాలు కావస్తుందన్నారు. మార్కెట్లో వివిధ రకాల పేర్లు తో ప్యాకెట్లు లభ్యమవుతున్నాయన్నారు . తద్వారా కంటిచూపు మందగించుట, కీళ్ల నొప్పులు, మోకాళ్ళ నొప్పులు ,మోచేతుల నొప్పులు , బరువు పెరుగుట ,చెడుకొలస్ట్రలు పెరిగిపోయే గుండె నొప్పికి దారితీస్తుంది అన్నారు.జ్ఞాపక శక్తి మందగిస్తుంది అన్నారు. ఎన్నో అనారోగ్యా సమస్యలకు కారణమవుతుందన్నారు. గతంలో రైతుల నుండి నువ్వులు, పల్లి కాయలు , పొద్దు తిరుగుడు, కుసుమాలు, కొబ్బరి, దోస గింజలు, భయంగా పంట పండించి నూనె తీయించి కొనేవారని తెలిపారు. మా వద్ద గింజలతో నూనె పట్టించి పది నిమిషాలలో ఇస్తామని చెప్పారు. పట్టణ వాసులకు ఐదు లీటర్ల నుండి ఆపై లీటర్ల వరకు డోర్ డెలివరీ సదుపాయం ఉందన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకుసేవలు అందుబాటులో ఉంటాయన్నారు.ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.













అభివృద్ధి బాటలో పయనిస్తున్న గుండాల

- మండల అభివృద్ధిపై ఆలేరు ఎమ్మెల్యే స్పెషల్ ఫోకస్
- రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత
- హైలెవల్ బ్రిడ్జి ప్రారంభంతో నెరవేరిన దశాబ్దాల కల
- పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక చొరవ
- మరిన్ని నిధులతో మన ఊరు మన బడిలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి



నవతెలంగాణ-గుండాల

జిల్లాలో మారుమూల మండలంగా ముద్రపడిన గుండాల మండల అభివృద్ధిపై ఆలేరు ఎమ్మెల్యే గొంగిడిసునీతా మహేందర్ రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టడంతో మండలం అభివృద్ధి బాటలో పయనిస్తోంది.మండలఅభివృద్ధికి ఎమ్మెల్యే సునీతామహేందర్ రెడ్డి పెద్దపీట వేస్తూ అధిక నిధులు మంజూరు చేయిస్తుండటంతో అభివృద్ధిపనుల్లో కొన్ని పనులు ఇప్పటికే పూర్తి కాగా,మరికొన్ని పనులు ప్రగతిలో ఉన్నాయి.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో,అప్పటి రామన్నపేట నియోజకవర్గంలో ఉన్న గుండాల మండలం ఎలాంటి అభివృద్ధి పనులుజరగక పూర్తిగా వివక్షతకు గురైంది.టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆలేరు ఎమ్మెల్యేగా గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపొందడంతో ఈ ప్రాంత నాయకుల విన్నపాలతో గుండాల మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో గతంతో పోల్చితే నేడు మండలంలో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.

మండల అభివృద్ధిపై ఎమ్మెల్యే స్పెషల్ ఫోకస్

రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత

గుండాల మండల కేంద్రంతో పాటు గ్రామాలకు వెళ్లేందుకు సరైన రహదారి వసతులు లేక ప్రజలు,వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.మండలం నుంచి ఒక్క డబుల్ రోడ్డు కూడా లేకపోవడంతో రవాణాసౌకర్యం మెరుగు పర్చేందుకు సునీత ఎమ్మెల్యేగా గెలిచిన తొలి దఫాలోనే నల్లగొండ,జనగాం, సూర్యాపేట జిల్లాలను కలుపుతూ ఆలేరు నుంచి గుండాల మీదుగా మోత్కూరు వరకు రూ.48 కోట్లు మంజూరు చేయించి డబుల్ బీటీ రోడ్డు పూర్తి చేయడంతో.ఈ డబుల్ రోడ్డు రావడంతో మండలం మీదుగా రాకపోకలు విపరీతంగా పెరిగాయి. మోత్కూరు, మోటకొండూర్, ఆత్మకూరు(ఎం), గుండాల మండలాలను కలిపేలా మండలంలోని సుద్దాల,పల్లెపహాడ్ గ్రామాల మధ్య బిక్కేరు వాగుపైరూ.14.50 కోట్లతో చెక్ డ్యాంతో పాటు హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ఇటీవల పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా ప్రారంభించడంతో ఆ ప్రాంతం రవాణా రేఖలో మారిపోయాయి. రవాణా సదుపాయం మెరుగవడంతో ఆ ప్రాంతంలో భూముల రేట్లు కూడాబాగా పెరిగాయి.గుండాల మెయిన్ రోడ్డు నుంచి రామారం మీదుగా కొమ్మాయిపల్లి రోడ్డుకు రూ.1.98కోట్లు,జామచెట్లబావి ఎక్స్ రోడ్డు నుంచి తుర్కలశాపురం రోడ్డుకు రూ.61.28 లక్షలు,గుండాల నుంచి వస్తాకొండూర్ మీదుగా జనగాం-సూర్యాపేట హైవే రోడ్డు వరకు రూ.3.90 కోట్లు,గుండాల నుంచి నూనెగూడెంమీదుగా జనగాం-సూర్యాపేట రోడ్డు వరకు రూ.1.25 కోట్లు,మరిపడిగ నుంచి గంగాపురం రోడ్డుకు రూ.3.25 కోట్లు,రామారం ఎక్స్ రోడ్డు నుంచి అంబాలకు రూ.2.84 కోట్లు మంజూరు కాగా పనులు టెండర్ దశలోఉన్నాయి.తుర్కలశాపురం నుంచి బండకొత్తపల్లి రోడ్డులో చెరువు వద్ద హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.3.50 కోట్లు మంజూరు చేయించారు.ఎన్నో ఏళ్లుగా ప్రజల ఆకాంక్షగా ఉన్న ఈ పనులన్నింటినీ ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని సీఎం కేసీఆర్,మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,జిల్లా మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డిల దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించారు.నూనెగూడెం గ్రామంలో రైతుల వ్యవసాయ బావుల వద్దకు వెళ్లడానికి బాట సక్రమంగా లేక నానా ఇబ్బందులు పడుతుండగా సర్పంచ్ తూనం రమేష్ చొరవతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా రూ.60 లక్షలతో 1.4 కిలోమీటర్ల మేర సీసీ రోడ్డు నిర్మించడంతో రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.సీసీ రోడ్ల కోసం ఒక్కో గ్రామానికి రూ.25 లక్షల చొప్పున మండలంలోని 20 గ్రామాలకు నిధులు మంజూరు చేయించి సీసీ రోడ్లు పూర్తి చేశారు.నూతనంగా ఏర్పడిన వంగాల గ్రామపంచాయతీకి అన్ని రకాల నదుపాయాలతో రూ.20 లక్షలతో కొత్త పంచాయతీ భవనం నిర్మించారు.పాచిల్ల,బూర్జుబావి గ్రామపంచాయతీల భవన నిర్మాణాలకు రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించారు.అంబాల గ్రామంలో రూ.25 లక్షలతో గౌడ సంఘం భవనం నిర్మించి ప్రారంభించారు.మరిపడిగ గ్రామంలో రూ.25 లక్షలతో పద్మశాలి భవనం నిర్మించారు.





మన ఊరు మనబడిలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మన ఊరు మనబడిలో భాగంగా నిధులను ఎక్కువమొత్తంలో కేటాయించారు.గుండాల ప్రాథమిక పాఠశాలకు రూ.6.70 లక్షలతో పనులు పూర్తయ్యాయి.ప్రాథమిక పాఠశాలలైన పెద్దపడిశాలలో రూ.8.47 లక్షలు,సీతారాంపురంలో రూ.8.84 లక్షలు,మరిపడిగలో రూ.11.92 లక్షలు,మాసాన్ పల్లి లో రూ.25.78 లక్షలు,బండకొత్తపల్లిలో రూ.18.76 లక్షలు,ఉన్నత పాఠశాలలైన గుండాలకు రూ.45.82 లక్షలు,పెద్దపడిశాలకు రూ.55.67 లక్షలు,వెల్మజాలకురూ.1.74 లక్షలు మంజూరు చేయించగా పనులు జరుగుతున్నాయి.



దేవాదుల కాల్వతో 27 వేల ఎకరాలకు సాగునీరు

సాగునీటి కాల్వలు లేని గుండాల మండల రైతాంగం ఎక్కువగా బిక్కేరు వాగుపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నది. దేవాదుల కాల్వల ద్వారా మండలానికి సాగు నీరుగా గోదావరి జలాలు అందించాలన్న లక్ష్యంతో సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక చొరవతో 90శాతం మేర కాల్వల నిర్మాణం పూర్తి చేయించి నవాబుపేట రిజర్వాయర్ ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు విడుదల చేయిస్తున్నారు.దేవాదుల కాల్వల కింద సుమారు 27 వేల ఆయకట్టుకు సాగునీరు అందుతున్నది.మండలంలోని 35 చెరువు,కుంటలను నింపుతున్నారు.బిక్కేరు వాగుపై రూ.5 కోట్ల చొప్పున బ్రాహ్మణపల్లి,పారుపల్లి గ్రామాల మధ్య,సుద్దాల,పల్లెపహాడ్,అంబాల గ్రామాల మధ్య చెక్ డ్యాంలు నిర్మించారు.చెక్ డ్యాంల నిర్మాణంతో భూగర్భ జలాలు పెరిగి ఆ గ్రామాల పరిధిలో సుమారు 3 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది.వంగాల గ్రామంలో వరద నీటితో రైతుల పొలాలు దెబ్బతింటుండటంతో వరద నీరు వెళ్లేందుకు ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి స్వంత డబ్బులు రూ.14 లక్షలు ఖర్చు చేసి బిక్కేరు వాగులోకి వరద నీరు వెళ్లేలా కాల్వ పనులు పూర్తి చేయించారు.

రైతుల శ్రేయస్సు ప్రభుత్వ ధ్యేయం





• మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పోరిడి శ్రీనివాస్

నవ తెలంగాణ -ఆలేరు టౌన్

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రైతుల శ్రేయసే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పోరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రైతుల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి అనేక సంచలనాత్మక నిర్ణయాలు తీసుకొని దేశంలోని వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, కేంద్ర ప్రభుత్వానికి ఆదర్శంగా నిలిచాడు అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యంగా రైతులకు రైతుబంధు, రైతు బీమా, పంటలకు పెట్టుబడి సహాయం, వివిధ బ్యాంకులలో రుణాల పంపిణీ పంపిణీ తో పాటు ఇటీవల రైతు రుణమాఫీ లక్ష రూపాయలు మాఫీ సంచలనాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. రైతులకు నేనున్నానంటూ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల ఉచిత నన్యమైన విద్యుత్ సరఫరా అందించడంతోపాటు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జల్లాలు రాష్ట్రంలోని పారిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ కే



చెందుతుందన్నారు. ఆలేరు వ్యవసాయ మార్కెట్ పరిధిలో శాసన సభ్యురాలు ,రాష్ట్ర ప్రభుత్వ విప్, గొంగిడి సునీత, డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి సహకారంతో వ్యవసాయ అధికారుల తోడ్పాటుతో పంట దిగుబడి సాధించడంతోపాటు, గిట్టుబాటు ధర కల్పిస్తూ పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు ఉంటాయన్నారు.భవిష్యత్తులో మార్కెట్ యార్డులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, మౌలిక వసతులు కల్పిస్తూ, రైతే రాజు అనే పదాన్ని నిజం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. అన్ని రకాల ధాన్యాలు కొనుగోలు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తామని వివరించారు. నియోజకవర్గం వ్యాప్తంగా కల్తీ విత్తనాలకు తావు లేకుండా, నాణ్యమైన విత్తనాల సరఫరాకు, ఎరువుల కొరత తలెత్తకుండా మార్కెట్, పిఎసిఎస్ అధికారులతో కలిసి ప్రత్యక్ష ప్రణాళిక రూపొందిస్తామన్నారు. గతంలో దళారుల కారణంగా అనేకమంది రైతులు మోసపోయారని, అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు.

గొంగిడి దంపతులతోనే ఆలేరు అభివృద్ధి





• కర్రే వెంకటయ్య, మల్లాపురం సర్పంచ్

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

ఆలేరు నియోజకవర్గానికి అత్యధికంగా నిధులు తెచ్చిఅభివృద్ధికి పాటుపడుతున్న ఘనత గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కే దక్కుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మల్లాపురం సర్పంచ్ కర్రే వెంకటయ్య అన్నారు.ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమ ప్రారంభం నుండి ఆలేరు నియోజకవర్గంలో ఉద్యమాన్ని నడిపించిన ఘనత గొంగిడి దంపతులకే దక్కుతుందన్నారు.అనారోగ్యం తో ఉన్న ఉద్యమ పంథ వదలని గొప్ప నాయకురాలు గొంగిడి సునీత అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఆలేరు ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి ప్రజల సమస్యలను సొంత సమస్యలుగా భావించి పరిష్కరిస్తున్న ఘనత సునీతమ్మకి దక్కుతుందన్నారు.సీఎం కేసీఆర్కు కూతురుగా ఉన్న సాన్నిత్యంతో నియోజక వర్గం కు అదిక నిదులు తీసుకువచ్చి అబివృద్ధి లో ముందుకు తీసుకెళు తున్నారన్నారు. ఆలేర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ మౌళి క సదుపాయాలు లింక్ రోడ్లు ఏర్పాటు ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. ఆలేర్ నియోజకవర్గంలో సాగునీరు లేక రైతుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దాన్ని అదిగమించేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఆలేరుకు సాగునీరు అందించేందుకు గోంగిడి దంపతులు



తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు .ఇప్పటికే కాళేశ్వరం కు ద్వారా కొన్ని చెరువులు నింపారని తెలిపారు.నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్రంలోనే ఏ నియోజకవర్గానికి రాని విధంగా ప్రత్యేక నిధులు రాబట్టడంలో గొంగిడి దంపతులు కృషి మరువలేనిదన్నారు. యాదగిరిగుట్ట మండలంలోని అన్ని గ్రామాల్లో కుల సంఘాలకు భవనాలు నిర్మిస్తున్న ఘనత కూడా ఆమెకే దక్కుతుందన్నారు ఆలేరు ప్రజల దీవెనలతో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

సవాళ్లను స్వీకరిస్తూ తనదైన శైలిలో జవాబు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో శాసన సభ్యురాలుగా, రాష్ట్ర ప్రభుత్వ విప్పుగా ప్రతిపక్షాలు వేస్తున్న ఎత్తుగడలకు దీటైన అయిన జవాబు ఇస్తూ , రాజకీయ ఎత్తుగడలను ఎదుర్కొంటూ, ప్రతిపక్షాలను, ప్రశ్నిస్తున్న వారిని సునాయాసంగా చెక్ పెట్టేస్తున్న మహిళా మణి సునీత నిజమే నియోజకవర్గంలో గత 40 సంవత్సరాల నుండి తెలపండిన రాజకీయ విశ్లేషకులు చెబుతున్న మాటిది. నియోజకవర్గంలో అనేకసార్లు ప్రతిపక్షాలు వివిధ రూపాలలో సునీతకు చెక్ పెట్టే పరిస్థితులు తీసుకువచ్చినప్పటికీ మొక్కవోని ధైర్యంతో ముందడుగు వేశారు. ప్రతిపక్షాల ముందు తగ్గేదే లేదన్నారు. ప్రతినిత్యం నీడల వెంటాడే సోషల్ మీడియా మధ్యలో ఆమె ఆచితూచి స్పందిస్తున్నారు. గత 1970 ,80 సంవత్సరాల మధ్య కాలంలో రాజకీయ పరిస్థితులు ఒకలా ఉండేవి. అప్పుడు సోషల్ మీడియా ప్రభావం అంతగా ఉండేది కాదు. కమ్యూనిస్టుల కంచుకోటైన ఆలేరు నియోజకవర్గం రాజకీయ పరిస్థితులు ఎప్పటికప్పుడు మారుతూ వస్తున్నాయి. 1970 నుండి 1990 వరకు ఈ ప్రాంతంలో ఒక వెలుగు వెలిగాయి. అనంతరం తెలుగుదేశం పార్టీ వచ్చాక, కొత్త చైతన్యం వచ్చింది. దాదాపు 20 నుండి 25 సంవత్సరాల పాటు, కమ్యూనిస్టుల చేతుల నుండిటీడీపీ మిత్రపక్షంగా మారి అధికారం కైవసం చేసుకుంది. అనంతరం కొంతకాలం కాంగ్రెస్ పార్టీ పాలన సాగింది. 2001 నుండి తెలంగాణ స్వరాష్ట్రం కొరకు ఉద్యమం సాగగా గొంగిడి సునీత తనదైన శైలిలో ముఖ్యమంత్రి కేసీఆర్ కు సన్నిహితురాలైంది. స్వరాష్ట్రం సాధించాక, ఉద్యమం అనంతరం జరిగిన పరిణామాలలో శాసనసభకు పోటీ చేసేందుకు టికెట్ కేటాయించబడింది. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ,రాష్ట్ర ప్రభుత్వ విప్పుగా విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందేందుకు శక్తివంచన లేకుండా గడప, గడప తిరుగుతూ, నియోజకవర్గం ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తూ రాజీలేని రాజకీయ ప్రయాణం చేస్తున్నారు. రాబోయే శాసనసభ ఎన్నికలకు సంసిద్ధం అవుతున్నారు.




గ్రామాల అభివృద్ధికి సునీతమ్మ కృషి



• కాల్నే భాస్కర్, దాతర్‌పల్లి ఉపసర్పంచ్

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వం గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాలనలోనే తమ గ్రామం దాతర్‌పల్లితో పాటు మండలం లోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయని దాతర్ పల్లి ఉప సర్పంచ్ కాల్నే బాస్కర్. తెలిపారు.మంగళవారం ఆయన నవతెలంగాణ తో మాట్లాడుతూ ఆలేరు కు గతంలో ఎమ్మెల్యేలుగా పనిచేసిన వారు గ్రామాల అభివృద్ధి పట్టించుకోలేదన్నారు 2014లో ఎమ్మెల్యేగా ఎన్నికైన గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి గ్రామాల్లో ఉన్న మౌలిక సమస్యలను గుర్తించి నిధులు మంజూరు చేశారన్నారు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు విద్యుత్ స్తంభాలు ప్రతి గ్రామంలో చేశా రన్నారు. ఆలేరు నియో జకవర్గంలో ఉ న్న రెండు ము న్సిపాలిటీల అ భివృద్ధి కూడా ఎమ్మెల్యే హ యంలోనే జరుగు తుందన్నారు. ఆ లేరు ని యోజకవర్గం త్వర లోనే కాళేశ్వరం జలాలతో సస్యశ్యామలం అవుతుందన్నారు ఎడారిగా ఉన్న ఆలేరు కు సాగునీరు రప్పిస్తున్న ఘనత కూడా గొంగిడి సునిత మహెందర్ రెడ్డి దే అన్నారు.



గొంగిడి తోనే బహుజనుల అభివృద్ధి

- పాపట్ల నరహరి, బీఆర్ఎస్ పట్టణ సెక్రెటరీ జనరల్

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఆలేరు నియోజకవర్గంలో బహుజనుల అభివృద్ధి పైనే



గొంగిడి దంపతులు ముఖ్యంగా దృష్టి పెట్టారు. పార్టీలో వివిధ స్థాయిలో బహుజనులకు ముఖ్యమైన స్థానాలు కల్పిస్తూ బహుజనుల ఎదుగుదలకు తోడ్పడుతున్నారు. దళితులు, బీసీలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతూనే రాజకీయ అభివృద్ధి సాధించగలరని, టీఎస్ ఐ పాస్ ద్వారా ఇండస్ట్రియల్ లోన్స్ తో సబ్సిడీలు, దళిత బంధుతో సొంత కాళ్లపై నిలబడే విధంగా అవకాశాలు కల్పించి, బీసీలకు లక్ష సాయంతో బహుజనుల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నారు. ముఖ్యంగా తోటి ఆడపడుచులకు ఆదర్శంగా నిలుస్తూ ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే పదవిని అలంకరించలని బహుజనుల తరపున కోరుకుంటున్నాను అన్నారు. ఎలాంటి పైరవీరులు లేకుండా ప్రజలందరూ తనకు ఒకటే అని ప్రజలకు తోడు ఉండేందుకు అనునిత్యం ప్రజల్లో ఉండి, ఆలేరు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రతి శనివారం ఆలేరులో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల కష్టాలు తెలుసుకొని, అధికారులను ఆదేశించి వెంటనే పరిష్కరిస్తున్నారు అని అన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా పేదలకు సొంతింటి కలను నిజం చేస్తున్నారన్నారు.

'కాంగ్రెస్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలి'

నవతెలంగాణ-కేతెపల్లి

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దైద రవీందర్ తమ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. కేతేపల్లి మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి చైతన్య పరచాలని కోరారు. ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ.యూసుఫ్ జానీ, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బయ్య ముత్తయ్యయాదవ్, మాజీ వార్డు మెంబర్ బయ్య ముత్తమ్మ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు నకిరేకంటి మంగమ్మ, మట్ట ఆనంద్ , తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేత

నవతెలంగాణ- ఆలేరు రూరల్

మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో ఆలేరు శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు టీఆర్ఎస్వి నాయకులు బండ జహంగీర్ క్రీడా సామాగ్రిని మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు శ్రీశైలం ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్వరాష్ట్రంలో సస్యశ్యామలం

- 36,270 కోట్లతో సూర్యాపేట జిల్లా అభివృద్ధి
- వ్యవసాయ రంగానికి పెద్దపీట
- నాలుగు వేల కోట్లతో రైతుబంధు, రుణమాఫీ,రైతుభీమా
- కాళేశ్వరంతో జలకళ
- మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

స్వరాష్ట్రంలో పంట భూములు సస్యశ్యామలంగా మారాయని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ఎస్పీకార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్ లో ఆయనకు జిల్లా పోలీసు యంత్రాంగం గౌరవ వందనం చేశారు.అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ అమరుల త్యాగఫలం తోటే నేడు మనం స్వాతంత్ర్య ఫలాలు అనుభవిస్తున్నామన్నారు.యావత్ జాతి అమరులకు రుణపడి ఉందన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తూ యావత్ భారతదేశానికి తెలంగాణా రోల్ మోడల్ గా మారిందన్నారు.ఒక్క సూర్యాపేట జిల్లాలోనే చరిత్రలోనే ముందెన్నడూ లేని రీతిలో అటు అభివృద్ధి తో పాటు ఇటు సంక్షేమ రంగానికి 36,270 కోట్లను ఖర్చు చేశామన్నారు. వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేయడమే కాకుండా వినూత్నమైన నిర్ణయాలతో వ్యవసాయ రంగంలో అద్భుతమైన ఫలితాలు సాధించమన్నారు.వ్యవసాయం, వాటి అనుబంధ శాఖలపై పెట్టిన ఖర్చు 7123 కోట్లు అని ఆయన వివరించారు. అందులో రైతుబంధు పథకానికి 2,964కోట్లు,రుణమాఫీ1,032 కోట్లు రైతుభీమా కు 178.80 కోట్లు ఖర్చు చెయ్యగా నీటి పారుదల రంగంపై 2,848.54 కోట్లు,పశుసంవర్ధక , మత్య శాఖలను కలిపి 273.05 కోట్లు ఖర్చు పెట్టినట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ రంగంలో సాధించిన విజయాలకు మూలమైన విద్యుత్ రంగంలోనూ విప్లవాత్మకమైన మార్పులు తీసుకోచ్చామన్నారు.ఆ ఘనత ముమ్మాటికి ముఖ్యమంత్రి కేసీఆర్ దే నన్నారు.యావత్ భారతదేశంలో వ్యవసాయానికి 24 గంటలు ఉచితంగా నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణా ప్రసిద్ధి కెక్కిందన్నారు.ఒక్క జిల్లాలోనే విద్యుత్ రంగంపై పెట్టిన ఖర్చు 1,558.18 కోట్లు అని ఆయన తెలిపారు. మూసి మురికి నీటితో అవస్థల పాలైన సూర్యపేట పట్టణ ప్రజలను మూసి మురికి నుండి





విముక్తి కల్పించడంతో పాటు జిల్లాలో ఇంటింటికి సురక్షితమైన మంచినీరు అందించేందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన మిషన్ భగీరథ పథకంలో భాగంగా జిల్లాలో 1277.16 కోట్లు ఖర్చు పెట్టినట్లు ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో నిర్మితమైన కాళేశ్వరం ప్రాజెక్ట్ నుండి అందుతున్న జలాలతోటే సూర్యాపేట జిల్లా సస్యశ్యామలంగా మారిందన్నారు. కాళేశ్వరం తొలి ఫలితం అందుకున్న మొదటి జిల్లా సూర్యపేటయోనన్నారు. అందుకు సూర్యపేట జిల్లా ఎప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రుణపడి ఉంటుందన్నారు.ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, శకటలా ప్రదర్శన, పలు రకాల స్టాల్స్ ఆకట్టుకున్నాయి.అనంతరం ఆయన స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు.అదేవిధంగా వృత్తిలో ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీచైర్‌పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్ రావు,రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్మెన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, జిల్లా కలెక్టర్ వెంకట్రావు, యస్ పి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రంలో ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ అక్కినపల్లి మీనయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ అక్కినపల్లి మీనయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి పి.నర్సిరెడ్డి, ట్రస్ట్ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, కంప్యూటర్ ఫ్యాకల్టీ పి.శంకర్, ఐద్వా జిల్లా నాయకురాలు తుమ్మల పద్మ విద్యార్థులు ఎం. సైదులు, కిరణ్, నవీన్, సాయి, రాజు పాల్గొన్నారు.



లబ్ది దారులకు రూ.323 కోట్ల ఆస్తుల పంపిణీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలు వివిధ సంక్షేమ పథకాలు ద్వారా స్వయం ఉపాధి రుణంలు, సబ్సిడీ రుణాల కింద 323 కోట్ల 25 లక్షల 20 వేల రూపాయల ఆస్తులను రాష్ట్ర శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, నోముల భగత్,భాస్కర్ రావు,రవీంద్ర కుమార్, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ మల్లికార్జునరెడ్డి, జిల్లా కలెక్టర్ కర్ణన్, ఎస్పీ అపూర్వరావు, అదనపు కలెక్టర్‌లు హేమంత్ కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ ఎం.సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..



హై స్కూల్ కి జిరాక్స్ మిషన్ విరాళం

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలో టంగుటూరు గ్రామ ఉపసర్పంచ్ నీల రామన్న ఆధ్వర్యంలో గ్రామంలో హై స్కూల్లో 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మెమొంటలు అందజేసి హై స్కూల్ కి జిరాక్స్ మిషన్ విరాళంగా ఇచ్చారు .అనంతరం మైక్ సెట్ కూడా అందించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రామనని అభినందించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దేశ ఐక్యతను చాటే విధంగా స్వాతంత్ర్య వేడుకలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్



నవతెలంగాణ - భువనగిరి

ప్రజలందరూ కులాలు , మతాలు, ప్రాంతాలు ,భాషాకు అతీతంగా దేశ ఐక్యతను చాటే విధంగా ఈ స్వాతంత్ర ఉత్సవాలు జరుపుకుంటున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ 77ఏండ్ల స్వాతంత్ర్య కాలాన్ని, పాలకుల పరిపాలన విధానాన్ని ,రాజ్యాంగ అమలు తీరును పరిశీలిస్తే రాజ్యాంగంలో పొందుపరుచుకున్న అంశాలు స్వేచ్ఛ స్వాతంత్ర్యం ,సార్వభౌమధికారం, ప్రజాస్వామ్య, లౌకికవాదం అంశాలను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో పేదలు, సామాన్య ప్రజలు అల్లాడుతున్నారని ధనవంతులు, సంపన్నులు ,శతకోటీశ్వర్లు వైభవంగా బతుకుతున్నారని అన్నారు. ఈ దేశ సంపద కొద్దిమంది చేతుల్లోకి వెళ్తున్నాయని మేధావులు, ప్రజలందరూ ఘోషిస్తున్నా పాలకులు పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. అలాగే దేశం సురక్షితంగా లేదని ,దేశంలో మత ఘర్షణలు, ప్రాంతీయ సమస్యలు, జాతుల మధ్య ఘర్షణలు జరుగుతున్న వీటిని ఆపాల్సిన పాలకులు వాటికి ఆజ్యం పోసే విధంగా వ్యవహరిస్తున్నాయన్నారు. మణిపూర్ రాష్ట్రం తగలబడుతుంటే ఆ రాష్ట్ర బీజేపీ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఆ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పే విషయంలో విఫలమయ్యాయన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఏదైతే కలలుగన్నారో అలాంటి స్వతంత్ర భారతాన్ని నిర్మించుకోవాల్సిన తక్షణ కర్తవ్యం ఉందన్నారు. మతోన్మాదం, అవకాశవాద రాజకీయ శక్తులను వెనక్కి కొట్టాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాల్రాజ్, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, ఈర్లపల్లి ముత్యాలు, వనం రాజు , బోడ భాగ్య, గంధమల మాతయ్య ,వడ్డెబోయిన వెంకటేష్, ఎండి. సలీం, బోడ హనుమంతు పాల్గొన్నారు.

స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో ఉద్యమించాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జున రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మల్లు వెంకట్ నరసింహ రెడ్డి భవన్ లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఫలాలు సంపన్న వర్గాలకే అందుతున్నాయన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ సంపద ఆదాని ,అంబానీలకు దోచిపెడుతున్నాడని విమర్శించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని ఇప్పటికే రాజ్యాంగ సవరణ చేస్తూ అనేక కీలక చట్టాలను మార్పులు చేస్తున్నారని విమర్శించారు.మణిపూర్ రాష్ట్రం రావణ కాష్టంలా కాలుతుంటే చలిమంట కాస్తుకుంటున్నారని విమర్శించారు. ప్రజలు మేల్కొని మత రాజకీయ బీజేపీ ప్రభుత్వాన్ని మట్టి పెట్టడం కోసం మరో స్వాతంత్ర్య పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, సిఐటియు సీనియర్ నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, వృత్తి దారుల సంఘం జిల్లా నాయకులు ఎల్గూరి గోవింద్, వీరబోయిన రవి,సిఐటియు జిల్లా అధ్యక్షులు రాంబాబు, సిఐటియు జిల్లా నాయకులు మేకనబోయిన శేఖర్,ప్రజా సంఘాల నాయకులు ధనియాకుల శ్రీకాంత్, జిల్లపల్లి నరసింహారావు, మేకన బోయిన సైదమ్మ,చిన్నపంగా నరసయ్య, యాతాకుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



పుట్టపాక లో ఎంఎన్అర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

మండలంలోని పుట్టపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నిర్వహించిన ఆటల్లో గెలుపొందిన వారికి మర్రి నర్సిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో మంగళవారం బహుమతులను ప్రదానం చేశారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ లతో పాటు స్పోర్ట్స్ ఈవెంట్స్ లో బాలురు, బాలికలకు వేర్వేరుగా సీనియర్, జూనియర్ విభాగాలుగా విభజించి క్రీడలను నిర్వహించారు.వీటిల్లో గెలుపొందిన వారిని ప్రథమ, ద్వితీయ బహుమతులకు ఎంపిక చేశారు. ఇలా ఎంపిక చేసిన వారికి మొత్తం 120 షీల్డ్స్ ను అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మెన్ మర్రి వసంత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించే ఆటల పోటీలకు ట్రస్ట్ తరుపున బహుమతులను ప్రదానం చేస్తున్నట్లు చెప్పారు.అదేవిధంగా తనకు వచ్చే గౌరవ వేతనం నుండి 5 వేల రూపాయలు ప్రాథమిక స్కూల్ లో విధ్యా వాలంటీర్ కి వేతనంగా చెల్లిస్తున్నట్లు, హైస్కూల్ లో హిందీ విధ్యా వాలంటీర్ కు వేతనం కు, ట్రస్ట్ నుండి సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యాక్రమంలో సర్పంచ్ సామల భాస్కర్, హెచ్ ఎం ఉషారాణి, ట్రస్ట్ కోశాధికారి మర్రి మనోహర్ రెడ్డి, గ్రామ ప్రముఖులు దొంతగానీ పెద్దులు, చెన్నోజు బ్రహ్మాచారీ, గజం సత్యనారాయణ, రావిరాల మల్లేశం, గాజుల అంజయ్య, నడికుడి నర్సిహ్మా, నాగరాజు, చిట్టిపోలు నాగరాజు, మర్రి మల్లారెడ్డి, శివ శంకరాచారీ, సిల్వేరు జంగయ్య, ఉపాధ్యాయులు విజయ, కోటిరెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-దేవరకొండ



మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిండి మండలానికి చెందిన 63మందికి రూ.63లక్షలు కళ్యాణ లక్ష్మీ చెక్కులను, చీరలను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కళ్యాణ లక్ష్మీ పేదలకు వరం అని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్ధన్ రావు,రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ నాగార్జున్ రెడ్డి, వ వా జీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పేర్వాల జంగా రెడ్డి,మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,మేకల కాశన్న,పాలగోని రవీందర్ రావు,తహసీల్దార్,తదితరులు పాల్గొన్నారు.

దేశానికే తెలంగాణ ఆదర్శం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు



సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మునుగోడు మండల కేంద్రంలో మనీ ఫంక్షన్ హాల్‌లో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, చండూరు ఎంపీపీ పల్లె కళ్యాణి, చండూరు జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండా పురుషోత్తంరెడ్డి, మునుగోడు ఎంపిటిసిలు బొడ్డు శ్రావణి నాగరాజ్ గౌడ్, ఈద నిర్మల శరత్ బాబు, మిరియాల లక్ష్మమ్మ బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు రామ్ చందర్ గౌడ్

నవతెలంగాణ-సూర్యాపేట

టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు రాంచందర్ గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ ని పోలీసులు అరెస్టు చేయడం లేదని, ఏ పోలీసు అయితే అరెస్టు చేయలేదో ఆ పోలీసులను డైరీలో రాసుకుంటూ తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాళ్ల సంగతి చూస్తానని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి పోలీసులను కించ పరిచే లాగా చేసిన అనుచిత వ్యాఖ్యలకు తక్షణమే బహిరంగ క్షమాపణ చేయాలని డిమాండ్ చేశారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని చట్టానికి లోబడి మాత్రమే పోలీస్ సిబ్బంది పని చేస్తారని తెలిపారు. రేవంత్ రెడ్డి పోలీస్ వ్యవస్థను కించపరిచేలాగా మాట్లాడడం సరికాదన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న చట్టానికి లోబడి మాత్రమే పోలీస్ వ్యవస్థ వ్యవహరిస్తుందని ఆయన పేర్కొన్నారు

రేవంత్‌రెడ్డి వాఖ్యలపై ఖండన

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పోలీస్ డిపార్మెంట్ పై, పోలీస్ అధికారుల మనోభావాలు దెబ్బతీసే విధముగా టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి తీవ్ర పదజాలంతో చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు జయరాజు, కార్యదర్శి సోమయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇలాంటి చర్యల వలన పోలీసుల ఆత్మాభిమానాన్ని దెబ్బ తీస్తూ పోలీసుల సహనాన్ని పరీక్షించకూడదని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పోలీస్ డిపార్మెంట్ పైన చేసిన వాక్యాల పట్ల ఆత్మ విమర్శన చేసుకోవాలని పేర్కొన్నారు.

ఉత్తమ టీఎంసీగా పద్మ



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ ఇన్‌చార్జి టీఎంసీ చిరుమర్తి పద్మకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మంగళవారం ఉత్తమ అధికారిగా శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవార్డు రావడానికి సహకరించిన మెప్మా పీడీ కరుణాకర్, నకిరేకల్ మున్సిపాలిటీ కమిషనర్ బాలాజీ, మెప్మా డిఎంసి శివాజీ, ఇతర సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నల్లగొండ కలెక్టరేట్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

భారత 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనాన్ని స్వీకరింరించారు. ఈ సందర్భంగా శాసన మండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది మహనీయుల ఉద్యమ పోరాటం ఫలితంగా, బ్రిటిష్ వలస పాలకుల పాలనను



కలెక్టర్ కార్యాలయంలో..

అంతమొందించి, స్వతంత్ర భారతావనిగా అవతరించి 76 సంవత్సరాలు పూర్తి చేసుకొని నేడు 77వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు చేస్తున్నామని తెలిపారు.

ఆకట్టుకున్న శకటాలు ప్రదర్శన..

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వివిధ శాఖల సంక్షేమ పథకాలు,ప్రగతి వివరించేలా ప్రదర్శించిన శకటాలు ఆకట్టుకున్నాయి. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ,అటవీ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, సంక్షేమ శాఖలు, నల్లగొండ మున్సిపాలిటీ, వ్యవసాయ శాఖ,విద్యా శాఖ,వైద్య ఆరోగ్య శాఖ,అగ్ని మాపక వాహనాలు ప్రదర్శించారు. ప్రత్యేక ఆకర్షణగా చిందు యక్షగానం, బంజారా నృత్య గిరిజన కళాకారులు, ఎస్.సి.కార్పొరేషన్ శకటం ముందు సాంప్రదాయ కళారూపం యక్ష గాన కళాకారులు వివిధ వేష ధారణ లతో ప్రదర్శనగా రాగా ఆకర్షణ గా నిలిచారు.అదే విధంగా బి.సి, ఎస్.సి.అభివృద్ధి, గిరిజన,మైనార్టీ అభివృద్ధి శాఖల శకటం ముందు నేరేడు గొమ్ము మండలం గుర్రం తండా కు చెందిన బంజారా నృత్యం తో గిరిజన మహిళలు ప్రదర్శనగా వెళ్లడం ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, నల్లమోతు భాస్కర్‌రావు, రమవత్ రవీంద్ర కుమార్, చిరుమర్తి లింగయ్య, నోముల భగత్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్, జిల్లా ఎస్పీ అపూర్వరావు, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి , జడ్పి వైస్ చైర్మన్ పెద్దులు ,మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి , జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి , గుత్తా అమిత్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయంలో..

జిల్లా కలెక్టరేట్ కార్యాలయ అవరణ లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ మువ్వన్నెల త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్‌లు హేమంత్ కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో..

77 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్పీ కే.అపూర్వరావు జిల్లా పోలీస్ కార్యాలయంలో గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె ఆర్‌కె. ప్రసాద రావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కె.హనుమంత రావు, యస్‌బి డిఎస్పీ సోమ్ నారాయణ్ సింగ్, నల్లగొండ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి,డి.సి.ఆర్.బి డిఎస్పీ సైదా నాయక్, డి.టి. సి డిఎస్పీ విఠల్ రెడ్డి, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసులు,సీఐలు సత్యనారాయణ, పి.యన్.డి ప్రసాద్,సూర్య నాయక్, కొండల్ రెడ్డి,జితేందర్ రెడ్డి,ఆదిరెడ్డి,శ్రీను,ఆర్.ఐ లుహరిబాబు, సంతోష్,నరేష్,యస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో...

నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వి.రమణాచారి, ఏఎంసీ ముసాద్ అహ్మద్, ఏసీపీ సత్యనారాయణ, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..



బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో..

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా వీటి కాలనీలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్‌నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, జెడ్పి వైస్ చైర్మన్ ఇరిగి పెద్దలు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రేగట్టె మల్లికార్జున రెడ్డి , మున్సిపల్



జిల్లా పోలీస్ కార్యాలయంలో..

చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, అభిమన్యు శ్రీనివాస్, పలువురు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, కార్యదర్శి సంధినేని జనార్ధన్‌రావు, నల్గొండ మండల పార్టీ అధ్యక్షుడు దేప వెంకట్ రెడ్డి పలువురు మహిళా నాయకులు పాల్గొన్నారు.

స్కూల్ స్వీపర్ల సమ్మె శిబిరంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయం ముందు జరుగుతున్న స్కూలు స్వీపర్ల సమ్మె శిబిరం దగ్గర జాతీయ



స్వీపర్ల సమ్మెలో..

జెండాను సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ఆవిష్కరించారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయం ముందు స్కూల్ స్వీపర్ల సమ్మె 53వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలైనా నేటికీ అందరికీ ఆ ఫలాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు రాజకీయ స్వాతంత్రం వచ్చింది గాని ఆర్థిక సమానత్వం సాధించలేక పోయామని అన్నారు. వెంటనే ప్రభుత్వం ఆలోచించి గత 52 రోజులుగా సమ్మె చేస్తున్న స్వీపర్లను పర్మినెంట్ చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 15 లక్షల రూపాయలు , నెలకు కనీస పెన్షన్ 10,500 రూపాయలు వారసులకు ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ స్కూల్ సీపర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పనస నరసింహ, మహిళా అధ్యక్షురాలు ఈ.పూలమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శులు పి. ఎల్లయ్య, ఎండి. హనీఫ్, ఉపాధ్యక్షులు ఎండి. సత్తార్, కే. యాదగిరి, ఎం. నాగయ్య కృష్ణవేణి, వెంకట్, నారాయణ, లింగయ్య స్వామి, దేవి, కోటయ్య, చెన్న కృష్ణయ్య, సోమలింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు జాతీయ జెండాను ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆవిష్కరించారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ చెన్నయ్య, మున్సిపల్ కార్యాలయం చైర్మన్ తిరునగర్ భార్గవ్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపిపి నూకల సరళ హనుమంత రెడ్డి, మార్కెట్లో చైర్మన్ సంపత్, మిల్లర్స్ లో అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హరిబాబు, ప్రెస్ క్లబ్ లో సీనియర్ జర్నలిస్టు ఆయూబ్, డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ వెంకట గిరి, కోర్టులలో న్యాయ మూర్తులు, ఆయా రాజకీయ పార్టీ కార్యాలయంలో నాయకులు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డబ్బికార్ మల్లేష్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కుందూరు వీర కోటిరెడ్డి, రవి నాయక్, గడగోజు ఏడుకొండలు, పాలుట్ల బాబయ్య, మట్టపల్లి సైదులు, అన్నభిమోజు నాగార్జున చారి, పెద్ది శ్రీనివాస్, మదార్ బాబా, జొన్నలగడ్డ రంగారెడ్డి, సైదులు బాబు తదితరులు పాల్గొన్నారు.



చిట్యాలటౌన్

చిట్యాలటౌన్ : దేశ స్వాతంత్రం కోసం ఎందరో అమరవీరులు ప్రాణ త్యాగాలు చేసిన ఫలితంగా బ్రిటిష్ వాళ్ల ఈ దేశం వదిలిపెట్టి వెళ్ళారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని శివాజీ నగర్ లోమంగళవారం ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల,ప్రజా సంఘాల నాయకులు జిట్టస్వామి, రమేష్, యాదమ్మ ,కవిత, సైదులు, దుర్గేష్ ,సురేష్, మల్లమ్మ ,రవి ,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : వలసవాద బ్రిటిష్ పాలన నుండి విముక్తికై ఎందరో త్యాగధనుల ఫలితంగా సాధించుకున్న స్వతంత్ర



ఎంజీయూలో...

ఫలాలను సామాన్య ప్రజానీకానికి అందించడం విద్యావంతుల బాధ్యతని ఎంజీ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్వతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా యూనివర్సిటీలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం యూనివర్సిటీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, ఓ ఎస్‌డీ ఆచార్య అల్వాల రవి, పాలకమండలి సభ్యులు డా అంజిరెడ్డి, డా ఆకుల రవి, డా కౌత శ్రీదేవి, ప్రిన్సిపాల్ ఆచార్య అన్నపూర్ణ, అరుణ, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్



నకిరేకల్

మద్దిలేటి, డా ప్రేమ్సాగర్, డా వై ప్రశాంతి, డా రమణారెడ్డి, డా మురళి ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నకిరేకల్ : నకిరేకల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్‌తో పాటు ప్రజాప్రతినిధులు అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దేవరకొండ : స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనకు



మిర్యాలగూడ

ప్రతి ఒక్కరు కృషి చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే, బీ ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీరాములు ,డి.ఎస్.పి గిరిబాబు,జడ్పీటీసీ కేతవత్ బాలు,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్ పిఎసిఎస్ చైర్మెన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, సీఐలు నాగభూషణరావు, సురేష్, ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు టివిన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ, పొన్నబోయిన సైదులు, విరమోని అంజిగౌడ్, ముడవత్ జయప్రకాష్ నారాయణ, బొడ్డుపల్లి కృష్ణ, ఎస్సైలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్యం వచ్చి ఏండ్లు గడుస్తున్నా పాలకులు తీరు మారలేదు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం



నవతెలంగాణ-మునుగోడు

స్వాతంత్రం వచ్చి 77 ఏళ్ల గడుస్తున్నా పాలుస్తున్న పాలకొల్లులో మాత్రం తీరు మారలేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను విస్మరించి పాలకులు పెట్టుబడి వ్యవస్థకు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. గ్రామాలలో ఏండ్ల తరబడి నుండి ఇక్కడి సమస్యలు అక్కడ దర్శనమిస్తున్నప్పటికీ పరిష్కరించాల్సిన పాలకులు మాత్రం వాటిని పట్టించుకోకుండా తమ పబ్బం గడుపుకునేందుకు తాత్కాలిక మరమ్మతులను చేపట్టి అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవడం దారుణమని మండిపడ్డారు. ఇప్పటికైనా పాలకులు గ్రామాలలో మేలుకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినప్పుడే గ్రామాలలో సమగ్ర అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరచకపోతే రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) చండూరు మండలం కార్యదర్శి మోగుదాల వెంకటేశం, మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, మండల నాయకులు యాసరాని శ్రీను, సాగర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఉప్పల పద్మకు సన్మానం

విద్యనభ్యసించిన పాఠశాలలోనే ఉపాధ్యాయురాలుగా ప్రశంసలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ బాలిక ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని, అదే పాఠశాలలో ప్రథమ శ్రేణి తెలుగు పండితురాలుగా పనిచేస్తూ ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా తీసుకున్న ఉప్పల పద్మను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అక్షర ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ తరపున మంగళవారం ఘనంగా సన్మానించారు. పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయిని, సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎం. సులోచనా రెడ్డి సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు స్వయంపాకుల విశ్వనాథం మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించి అనేక అవరోధాలను అధిగమించి విద్యలో ఉన్నత స్థాయికి ఎదిగిన ఉప్పల పద్మ నేటి సమాజానికి ఆదర్శం అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అక్షర వెల్ఫేర్ సొసైటీ బాధ్యులు ఏచూరి మురహరి, నంద్యాల కృపాకర్‌రెడ్డి, పులి కృష్ణమూర్తి, ఉప్పల శ్రీనివాస్, చంద్రారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు రేణుక,సుకన్య, నాగమణి, జ్యోతి,పార్వతి, గీత, విజయదుర్గ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉప్పల పద్మ మాట్లాడుతూ విద్యనభ్యసించే సమయంలో ఇదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా విద్యాబోధన చేసిన సులోచనారెడ్డి (80) వయస్సులో విద్యార్థినిగా నన్ను గుర్తుపెట్టుకుని ఈరోజు అక్షర సొసైటీ తరపున సత్కారం చేయడం జీవితంలో తనకు మరువలేని సంతోషకరమైన విషయం అన్నారు. గురువు సులోచనరెడ్డికు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు.

రాగిరెడ్డి వీరారెడ్డి వర్ధంతి



నవతెలంగాణ-దేవరకొండ

విద్యార్థి ఉద్యమ నాయకుడు అమరజీవి రాగిరెడ్డి వీరారెడ్డి 42 వర్ధంతి మంగళవారం ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ అమర జీవి రాగిరెడ్డి వీరారెడ్డి వర్ధంతి స్వాతంత్రం వచ్చిన పేదల భూముల కోసం రాయినిపాలెం గ్రామంలో అసువులు బబాసిన వీరుడు వీరారెడ్డి అని ఆయన సేవలను కొనియాడారు. అమరవీరునికి జోహార్లు అర్పిస్తూ..వారి ఆశయాలను సాధించడం కోసం ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కుర్ర రాహుల్, కిరణ్, హేమంత్, గణేష్, రాజేష్, శ్రవణ్, హేమ శంకర్, హరీష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

16న దోబీ ఘాట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ- చిట్యాలటౌన్

రెండు కోట్ల వ్యయంతో దోబీ ఘాట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయటానికి ఈ నెల 16న నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య రానున్నారని మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి తెలిపారు. చిట్యాల పట్టణంలో పాత శివనేని గూడెం రోడ్డులో రెండు కోట్ల వ్యయంతో దోబి ఘట్ నిర్మాణ పనుల శంకుస్థాపన సమీక్ష సమావేశం మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. శంకుస్థాపన కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, మెండే సైదులు, బెల్లి సత్తయ్య, పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్, జట్ట బొందయ్య, సిలివేరు శేఖర్, దాసరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలి

నవతెలంగాణ-నకిరేకల్

విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధరరావు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నకిరేకల్, నోముల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడా, సాంస్కృతిక, వ్యాసరచన పోటీల విజేతలకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి స్వాతంత్ర సమరయోధుల పోరాట స్ఫూర్తితో ఎదిగి సమాజంలో గౌరవప్రదమైన స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సామ మల్లమ్మ ఉపసర్పంచ్ మల్లారెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'సొసైటీలో అవినీతిపై నోరు మెదపరేం'

నవతెలంగాణ-మర్రిగూడ

సొసైటీలో తరుగు కింద 45 లక్షల అవినీతి జరిగిన ఇప్పటికీ పీఏసీఎస్ చైర్మెన్ పందుల యాదయ్య గౌడ్, సీఈవో శ్రీను నోరు మెదపరటం లేదని మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఇద్దరు డైరెక్టర్లతో వచ్చిన పీఏసీఎస్ చైర్మన్‌ను, సీఈఓను ధాన్యం కోతకు గురైన రైతులు నిలదీశారు. కాసేపు చైర్మెన్‌తో వచ్చిన ఓ డైరెక్టర్‌కు రైతులకు మధ్య ఉధృత వాతావరణం నెలకొన్నది. అవినీతిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా రైతుల ఆవేదనను విస్మరిస్తున్నారని నిరసిస్తూ జెండా ఆవిష్కరణ చేయడానికి చైర్మెన్ అర్హుడు కాదని తెలుపుతూ రైతులు అక్కడికి వచ్చిన ఓ రైతు చేత జెండా ఆవిష్కరణ చేయించారు. ఈ కార్యక్రమంలో రైతులు, డైరెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధిని ఎంచుకోవాలి



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

నేటి ఆధునిక యుగంలో యువత చదువుతోపాటు ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీపడుతూ వృధాగా ఉండకుండా ఏదో ఒక స్వయం ఉపాధిని ఎంచుకోవాలని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన పంచమిత్ర గ్రూప్ ఆఫ్ ఎంటర్ప్రైజెస్ దుకాణాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు అవసరమయ్యే వివిధ రకాల వస్తువులు ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేస్తే ఉచితంగా ఇంటికి డెలివరీ చేసే విధానం అభినందనీయమని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మంగయ్య నాయక్, ఏకుల సురేష్, భాస్కర్, రాజునాయక్, రాము, నిర్వాహకులు రామకృష్ణ, సోమేశ్, సుబ్బు, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఎంపీడీవోగా గుండగోని యాదగిరిగౌడ్



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రభుత్వ పథకాల అమలు, మెరుగైన సేవలు అందించినందుకుగాను నార్కట్‌పల్లి ఎంపీడీవో. గుండగోని యాదగిరిగౌడ్‌ను జిల్లా ఉత్తమ ఎంపీడీవోగా ఎంపిక చేసి మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ కర్ణన్, ఎస్పి కే .అపూర్వరావు చేతుల మీదుగా అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవోను మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల, గ్రామానికి చెందిన చెన్నారపు అంజయ్య (48) ఈనెల 13 తేదీ రాత్రి నుంచి కనబడుటలేదని స్థానిక ఎస్సై సైదాబాబు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎవరికైనా కనబడితే నార్కట్‌పల్లి ఎస్సై 8712670186 నంబర్‌కు తెలియపరచాలని కోరారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బొడ్డు క్రిష్ణయ్య మృతి



నవతెలంగాణ-నకిరేకల్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బొడ్డు క్రిష్ణయ్య అనారోగ్యం కారణంగా సోమవారం తన నివాసం బండమీద గూడెంలోని తన నివాసంలో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి సందర్శించి ఆయన భౌతిక కాయంపై ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నాడు జరిగిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో భీమ్‌రెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యంలతో కలిసి నాటి పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారన్నారు. చనిపోయేంతవరకు నీతిగా, నిజాయితీగా జీవించారని తెలిపారు. అనేక ఆటుపోట్లు వచ్చినప్పటికీ చివరి వరకు సీపీఐ(ఎం) కొనసాగుతూ అర్వపల్లి, శాలి గౌరారం పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, కొలిషెట్టి యాదగిరిరావ్, నెమ్మది వెంకటేశ్వర్లు, చేర్యు యకలక్ష్మి, మట్టిపల్లి సైదులు, ఊట్కూరు మాజీ సర్పంచ్‌లు యానాల పాపిరెడ్డి అన్నెబాయిన సుధాకర్ శాలి గౌ రా రం, అర్వపల్లి మండల పార్టీకార్యదర్శి లు చలకానీ మల్లయ్య, వజ్జే శీను, నాయకులు టీ. జగన్ గుండాల సత్య నారాయణ అన్నెబాయిన కిరణ్ కుమార్, నాగరాజు, సత్తయ్య, సైదుల, శీను పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఢిల్లీలో తమ హక్కులను సాధించడానికి రైతులు చేసిన పోరాటం సందర్భంగా కేంద్రం వారికి ఇచ్చిన హక్కులను వెంటనే అమలు చేయాలని ఎస్కేయం జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వస్కుల మట్టయ్య, బంటు వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం రాత్రి 8 గంటల నుంచి మంగళవారం రాత్రి 1 గంటల వరకు ఎస్కేయం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆటపాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పోరాటాల సందర్భంగా ఢిల్లీలో చనిపోయిన రైతులకు వారు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ హక్కుల కోసం రైతులు ఢిల్లీలో ఉద్యమించడం జరిగిందని, కానీ మోడీ ప్రభుత్వం అప్పుడు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాగిరెడ్డి మంగారెడ్డి, వస్కుల సైదమ్మ, గువ్వల వెంకటయ్య, వస్కుల గోపి, కన్యకండి రామకృష్ణ, పోతుగంటి కాశి, గోగుల యాదగిరి, వస్కుల భరత్, సీతారాములు, దేవరకొండ చంద్రమౌళి, లింగయ్య, రామాచారి, ఆమని, మల్లయ్య పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-మర్రిగూడ

మునుగోడు నియోజవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో మంగళవారం నియోజకవర్గ కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామానికి చెందిన కాటం శ్రీనివాస్, పల్లె వెంకటేశం, కుమార్తెలకు సంబంధించిన కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఐతగోని వెంకటయ్య ఆధ్వర్యంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.



రాధకు ఉత్తమ డీఏఓగా అవార్డు

నవతెలంగాణ-మిర్యాలగూడ

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన కార్యక్రమంలో మిర్యాలగూడ ఆర్డిఓ కార్యాలయం పనిచేసే డివిజన్ పరిపాలన అధికారి (డిఏఓ) పి.రాధకు ఉత్తమ అధికారిగా అవార్డు, ప్రశంసా పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చేతులు మీదుగా మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్, జిల్లా ఎస్పీ అపూర్వరావు, జిల్లా అదనపు కలెక్టర్లు, మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, ఆర్డిఓ చెన్నయ్య తదితరులు హాజరైనారు. డీఈవో రాధాకు ఉత్తమ అధికారి అవార్డు రావడం పట్ల రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్, తాసిల్దార్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేశారు.

నవతెలంగాణ
సూర్యాపేట
బుధవారం 16 ఆగస్టు 2023



ఎంపీడీవోకు ఉత్తమ అవార్డు



నవతెలంగాణ-నాగారం

నాగారం మండల ఎంపీడీవో కాలి శోభారాణి విధి నిర్వహణలో భాగంగా ఉత్తమ సేవలో అందించినందుకు స్వాతంత్ర వేడుకల సందర్భంగా ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. సందర్భంగా మాట్లాడుతూ ఉత్తమ సేవా అవార్డు లభించడం గర్వించదగ్గ విషయమన్నారు. కష్టపడి పనిచేసిన వారికి తప్పక గుర్తింపు లభిస్తుందని అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు.

శ్రీనుకు ఉత్తమ ఏఈఓ అవార్డు



నవతెలంగాణ- తిరుమలగిరి

జిల్లా ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారి గా ఎంపికైన తిరుమలగిరి మండలం జలాల్పురం క్లస్టర్ ఏ ఈ ఓ జి. శ్రీను నేడు 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యవసాయ శాఖ లో వ్యవసాయ విస్తరణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న జి.శ్రీను జిల్లా ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారిగా ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ కార్యాలయం పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సూర్యాపేట జిల్లా విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జిల్లా కలెక్టర్ వెంకట్రావు చేతుల మీదుగా ఉత్తమఅవార్డును అందుకున్నారు.

ప్రజా వైద్యశాల డాక్టర్ కొంగర దేవదాసు మృతి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్ నగర్ పట్టణంలో ప్రజా వైద్యశాలను ఏర్పాటు చేసి 30 సంవత్సరాలు పైగా పట్టణ ప్రజలకు అతి తక్కువ ఫీజుతో వైద్య సేవలు అందించిన ప్రముఖ డాక్టర్ కొంగర దేవదాస్ మంగళవారం ఉదయం విజయవాడలో ఆయన కుమారుని డాక్టర్ రవికాంత్ నివాసంలో మరణించారు. వామపక్ష భావాలతో నిండి ఉన్న డాక్టర్ దేవదాస్ పట్టణ ప్రజలకు సుపరిచితుడు. ఆయన అనారోగ్యానికి గురై గత పది సంవత్సరాలుగా కోమాలోనే ఉంటున్నాడు. ఆయనకు ఇద్దరు కుమారులు శ్రీకాంత్, రవికాంత్ ఒక కూతురు ప్రశాంతి ముగ్గురు కూడా డాక్టర్లే. ఆయన మృతికి సీపీఐ(ఎం) నాయకులు పట్టణ కార్యదర్శి నాగవరపు పాండు, మండల కార్యదర్శి పోతనబోయిన హుస్సేన్, నాయకులు శీలం శ్రీను, పల్లె వెంకట్ రెడ్డి, దుగ్గి బ్రహ్మం, కొనిజేటి విజయభాస్కర్‌రావు, సీపీఐ(ఎం) నాయకులు కంబాల శ్రీనివాస్, ఎల్లావుల రాములు, పాలకూరి బాబు, గుండు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామల శివారెడ్డి, అరుణ్ కుమార్, ఆంధ్రభూమి, డెక్కన్ క్రానికల్ సీనియర్ రిపోర్టర్ తూముల వెంకటేశ్వర్లు, టీవీ ఎల్ నూకల నరేందర్‌రెడ్డి, చైతన్య విద్య సంస్థల కరస్పాండెంట్లు మెరెడ్డి దామోదర్ రెడ్డి, ఎల్లారెడ్డి, వివిధ రాజకీయ పక్షాల నాయకులు, మిత్రులు బంధువులు, సంతాపం తెలియజేశారు.

'రోడ్డు పనులు వెంటనే చేపట్టాలి'



నవతెలంగాణ-మునగాల

గణపవరం రోడ్డును వెంటనే డబల్ రోడ్డుగా పునర్ నిర్మాణ పనులు చేపట్టాలని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్ డిమాండ్ చేశారు. మంగళవారం కురిసిన చిన్నపాటి వర్షానికి రహదారిపై మోకాళ్ళ లోతు నిలిచిన నీటిలో నాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగాల మండల కేంద్రం నుండి మూడు మండలాల పరధిలో 23 గ్రామాలకు ప్రధాన రహదారిగా ఉన్న ఈ రహ దారి నిర్లక్ష్యానికి గురౌతుందని ఆరోపిం చారు. ప్రభుత్వ యంత్రాంగం, ఆర్అండ్ బి అధికారులు తక్షణమే స్పందించి మండల కేంద్రం నుండి గణపవరం వరకు డబల్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల నాయకులు దేవారం శ్యామ్ సుందర్ రెడ్డి, సిరికొండ నవీన్, సిరికొండ రాకేష్, బానోతు గోపి, మహేష్, ఏ.అచ్యుత్, వినయ్ పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ మెకానిక్ అసోసియేషన్ మండల అధ్యక్షునిగా లింగారెడ్డి

నవతెలంగాణ - మద్దిరాల

మోటార్ సైకిల్ మెకానిక్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు గా బెజ్జంకి లింగా రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు మండల మెకానిక్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.మంగళ వారం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఉపాధ్యక్షుడిగా తాళ్లపల్లి మహేందర్ గౌడ్, కోశాధికారిగా దేవులపల్లి సతీష్, కార్యదర్శిగా ఎలిమినేటి ఉమేష్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ టూవీలర్ అసోసియేషన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో. అసోసియేషన్ సభ్యులు భూపతి కృష్ణ,వెలుగు జనార్దన్,బోనగిరి సందీప్,అల్లి రవి,వడ్లకొండ హరీష్,సాయి, దువ్వ గిరి, సంపత్, సాగర్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

అరిబండి ఓంకార్ 31 వ వర్ధంతి



నవతెలంగాణ -నేరేడుచర్ల

కామ్రేడ్ అరిబండి ఓంకార్ 31 వ వర్ధంతిని మండలంలోని పెంచికల్ దిన్న గ్రామ సీపీఐ(ఎం) కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆపార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అరి బండి ఓంకార్ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారని, ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ మండల కమిటీ సభ్యులు మర్రి నాగేశ్వరరావు, అల్వాల శ్రీధర్ రేబిల్లి బిక్షం, నందమూరి బాబురావు, సుంకరి వెంకటేశ్వరరావు ,అరబండి రామారావు, బొప్పన రాణమ్మ, పాలకూరి రాములమ్మ, సిపిఎం పార్టీ నాయకులు చిలక రాజు పాండు, నగరి శ్రీను, వల్లంశెట్ల ప్రవీణ్ ,కర్నాటి మురళి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-కోదాడరూరల్


మున్సిపాలిటీ పరిధిలోని 30 వ వార్డులో 15లక్షల రూపాయల నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ పెండెం వెంకటేశ్వర్లు, తిపిరిశెట్టి సుశీల రాజు, బీఆర్ఎస్ నాయకులు రామినేని సత్యనారయణ, చిమ్మేట శ్రీనివాస్, రాయబారపు బాగ్యమ్మ, స్వరూప, చిట్యాల నాగరాణి, బానోతు స్వాతి, యాట ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయండి



నవతెలంగాణ-నాగారం

ఈనెల 20వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజ్ ఓపెనింగ్ సందర్భంగా ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ మహాసభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లేట్లపల్లి ఉప్పలయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి 3,000 మందిని తరలించి బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యకూరం వెంకన్న, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి, మండల ప్రధాన కార్యదర్శి అంజయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యులు పొదిల రమేష్, మండల ఉపాధ్యక్షులు దోమల బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.



గ్లాసులు, వాటర్ బాటిల్స్ పంపిణీ

నవ తెలంగాణ-తిరుమలగిరి

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండలం లోనిగుండెపురి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులు జి.ఆనంద భాస్కర్ 60 మంది విద్యార్థులకు సొంత ఖర్చులతో గ్లాసులు ,వాటర్ బాటిల్స్ ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సున్నపోజు సోమయ్య గ్రామ సర్పంచ్ పాక రేణుక వెంకన్న, ఉప సర్పంచ్ పి.జానకీ రాములు, రామారావు, స్వరూప, రవీందర్ నాయక్, మహేష్ గౌడ్, ఉపాధ్యాయులు, యూత్ సభ్యులు యాదగిరి పాల్గొన్నారు.

సీఎం రాక కోసం ఆతృతగా ఎదురు చూస్తున్న ప్రజలు

- 70 ఎకరాల్లో లక్ష మందితో సిఎం కేసీఆర్ సభ,
- ఉమ్మడి నల్లగొండ జిల్లా కేసీఆర్ ఖిల్లా
- 12 కు 12 బీఆర్ఎస్‌వే
- బీఆర్ఎస్‌కు తిరుగులేదు.. కాంగ్రెస్ , భాజపాలకు స్థానం లేదు..
- మూడో సారీ కేసీఆర్ సారే.. వచ్చేది మన సర్కారే..
- రాష్ట్రంలో 119 స్థానాల్లో పోటీ చేయడానికి బీఆర్ఎస్‌కు తప్పా ప్రతిపక్షాలకు అభ్యర్థులే లేరు
- ఉమ్మడి జిల్లా శాసన సభ్యులు, ఎంపీ, ఎమ్మెల్సీలతో కలిసి సభా స్థలిని పరిశీలించిన మంత్రి జగదీశ్‌రెడ్డి



నవ తెలంగాణ-సూర్యాపేట

కాళేశ్వరం జలాలతో సూర్యాపేట నియోజకవర్గాన్ని పచ్చగ మార్చిన అపరభగీరథుడు సిఎం కేసీఆర్ రాక కోసం ప్రజలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఈ నెల 20 న సిఎం కేసీఆర్ సూర్యాపేట పర్యటన సందర్భంగా మంగళవారం స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్లో మంత్రి అధ్యక్షతన జరిగిన నియోజక వర్గ విస్తృత స్థాయి సమావేశం లో నల్లగొండ జిల్లా కు చెందిన శాసన సభ్యులు, ఎంపి, ఎమ్మెల్సీ, నియోజక వర్గ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈనెల 20 న అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి సిఎం కేసీఆర్ సూర్యాపేట కు వస్తున్న సభ సందర్భంగా తమ జీవితాలను మార్చిన మహా నేత కు స్వాగతం పలకడానికి ఆయన మాటలు ప్రత్యక్షంగా వినడానికి ఊర్లకు ఊర్లు స్వచ్ఛందంగా ఏర్పాట్లు చేస్కుండటమే వారి ఆతృతకు కేసీఆర్ పై ప్రజలు కున్న ప్రేమా అభిమానులకు నిదర్శనం అన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో చరిత్ర లో నిలిచిపోయేలా సిఎం సభ ఉంటుందన్నారు. కొత్త మార్కెట్ సమీపం లో సుమారు 70ఎకరాల విస్తీర్ణం లో నిర్వహించ బోయే బహిరంగ సభ ను బీఆర్ ఎస్ శ్రేణులు విజయవంతం చేయాలని మంత్రి పిలుపు నిచ్చారు. మేము సింహాలమని మాకు ఎదురే లేదని విర్ర వీగిన కాంగ్రెస్ వృద్ధ సింహాల ను మట్టి కరిపించిన ఘనత సిఎం సారథ్యం లోని బీఆర్ఎస్ యువ ఎమ్మెల్యే లది, బీఆర్ఎస్ శ్రేణుల దే అన్నారు. 12 కు 12 స్థానాలలో గులాబీ జెండా ఎగురవేసి ఉమ్మడి నల్లగొండ జిల్లా కేసీఆర్ ఖిల్లా గా మారిందన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా ఉమ్మడి జిల్లా లో 12 స్థానాలోనూ ఎగిరేది గులాబీ జెండా నే అని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడిగా, ఏమి కావాలో తెలిసిన నాయకుడిగా కళ్యాణ లక్ష్మి, రైతు బంధు , రైతు బీమా,24 గంటల విద్యుత్ , ఆసరా పెన్షన్ల నుండి నిన్నటి రుణ మాఫీ వంటి పథకాలను తీసుకువచ్చి ప్రజల మనసులో సిఎం కేసీఆర్ సుస్థిర స్థానం పొందారని కొనియాడారు. పరిపాలన సౌలభ్యం కోసం, ప్రజల కు సౌకర్యవంతంగా ఉందేదుకు సూర్యాపేట ను జిల్లా గా మారవడమే కాదు, అందుకు అనుగుణంగా అద్భుతమైన సమీకృత కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీసు కార్యాలయ భవనం , మోడల్ మార్కెట్ తో పాటు , ప్రజలకు మెరుగైన వైద్య సేవల కోసం మెడికల్ కాలేజ్ ను నిర్మించి సూర్యాపేట విశిష్టత ను కీర్తిని పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అన్నారు. ఆయన రాక ను ప్రజలు పండుగలా భావిస్తున్నారని అయన రాక కోసం వెయ్యి కళ్ళ తో ఎదురు చూస్తున్నారని మంత్రి తెలిపారు.కేసీఆర్ రాక సందర్భంగా లక్షలాది గా స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు సిద్ధమవుతున్న ప్రజల కోసం బీఆర్ఎస్ శ్రేణులు తగిన ఏర్పాట్లు చేయాలని మంత్రి దిశా నిర్దేశం చేశారు. మూడోసారి సారే గెలిచేది బీఆర్ఎస్ పార్టీ నే అని కాంగ్రెస్ , బిజెపి లకు స్థానమే లేదన్నారు. రాష్ట్రం లో 119 శాసన సభ స్థానాల్లో పోటీ చేయడానికి బీఆర్ఎస్ పార్టీ కి తప్పా, కాంగ్రెస్ , భాజపా లకు స్థానమే లేదన్నారు. అనంతరం ఉమ్మడి జిల్లా శాసన సభ్యులు , ఎంపి ఎమ్మెల్సీ లు ప్రజా ప్రతినిధుల తో కలిసి నూతన మార్కెట్ సమీపం లోని సిఎం కేసీఆర్ బహిరంగ సభా స్థలి ని మంత్రి జగదీష్ రెడ్డి పరిశీలించారు. వేదిక, పార్కింగ్, వంటి ఏర్పాట్లపై చర్చించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట, నల్లగొండ జిల్లా ల శాసనసభ్యులు గాధరి కిషోర్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగత్, నలమోతు భాస్కర్ రావ్, చిరుమర్తి లింగయ్య కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, శానంపూడి సైది రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్, ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, యాదాద్రి, సూర్యాపేట జిల్లా జడ్పి చైర్మన్ సందీప్ రెడ్డి, గుజ్జా యుగంధర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీ సభ ఏర్పాట్ల బాధ్యత ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యే దే...

ఉమ్మడి జిల్లా లో బీఆర్ ఎస్ పార్టీ ఏ కార్యక్రమం చేపట్టినా, జిల్లా మంత్రి గా దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించే మంత్రి జగదీష్ రెడ్డి కి ఉమ్మడి జిల్లా కు చెందిన శాసనసభ్యులు, ఎమ్మెల్సీ , ఎంపి, జడ్పి చైర్మన్ లు అండగా నిలబడనున్నారు. నాలుగు రోజులే సమయం ఉన్న నేపథ్యం లో 17 వ తేదీ నుండి జిల్లా కు చెందిన శాసన సభ్యులు నియోజక వర్గం లోనే తిష్టవేయనున్నారు. సూర్యాపేట నియోజక వర్గం లోని నాలుగు మండలాలు, మున్సిపాలిటి వార్డ్ లలో వేరు వేరు గా బాధ్యత లు తీసుకోనున్న ఎమ్మెల్యే లు సభ కు వచ్చే ప్రజల కు కావాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించనున్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కోదాడరూరల్

స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం, మహిళా మండలి, మార్కెట్‌యార్డ్, ఆర్డీవో కార్యాలయం, ఎమ్మార్వో, ఎంపీడీవో, మార్కెట్ కమిటీ, పిఎసిఎస్, గాంధీ పార్క్, గ్రంథాలయం, షకీలా ప్రార్థన మందిరం, పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని జండా ఎగురవేస్తూ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అన్ని స్థాయిలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ఆధ్వర్యంలో..

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం, మున్సిపాలిటీ, గాంధీ సెంటర్, గ్రంథాలయం, సంఘ బంధం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం, మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షురాలు పద్మావతి రెడ్డి పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో..

పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మునిసిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించి, స్వాతంత్ర ఉద్యమం లో పాల్గొని దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకున్నారు. అనంతరం పట్టణ పరిధిలోని గాంధీ పార్క్, గ్రంథాలయం, వైష్ణవి టవర్స్, 5,6,31 వ వార్డ్ అంగన్వాడి కేంద్రాలు,పెరిక హాస్టల్, బిఎస్ఎన్ఎల్ కార్యాలయం దగ్గర ఆటో అసోసియేషన్ వివిధ ప్రాంతాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

పట్టణంలోని స్థానిక లారీ ఓనర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కనగాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేసి అంగరంగ వైభవంగా మంగళవారం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కొల్లు ప్రసాదు, ప్రధాన కార్యదర్శి టి కృష్ణ, సహాయ కార్యదర్శి ఎం డి రఫీ, కోశాధికారి వై నరసయ్య, తెలంగాణ స్టేట్ లార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రామినేని శ్రీనివాసరావు, పెద్ది అంజయ్య, నరసరాజు, షేక్ బాబా లారీ అసోసియేషన్ సభ్యులు లారీ డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : పట్టణంలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక రామస్వామి గట్టు వద్ద ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి జాతీయ జెండాను ఎగరవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత రాష్ట్రం అన్ని రంగాలలో ముందంజలో ఉందన్నారు ముఖ్యంగా విద్యుత్తు నీళ్ల విద్య వైద్యం సంక్షేమ పథకాల అమలురైతుబంధు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర మరియు ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో దేశంలోనే అగ్రగామిగా ఉందన్నారు నియోజకవర్గంలో గత నాలుగు సంవత్సరాల నుండి శరవేగంతో అభివృద్ధి పనులు ముందుకు సాగాయని నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు నియోజకవర్గంలో ఏ గ్రామానికి అయినా అరగంటలో వెళ్లే విధంగా అన్ని గ్రామాలలో రోడ్ల నిర్మాణం జరిగిందని త్రాగు సాగునీరు అన్ని గ్రామాలకు అందే విధంగా కృషి చేశామన్నారు నియోజకవర్గం లో 11 కళాశాలలు ఉన్నాయని కార్మికుల కోసం ప్రత్యేకంగా ఈ ఎస్ ఐ హాస్పిటల్ ఏర్పాటు చేశామన్నారు నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవిఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి ఎమ్మార్వో కార్యాలయంలో తహసిల్దార్ మండడి నాగార్జున రెడ్డి పోలీస్ స్టేషన్లో ఎస్సై హరికృష్ణ సిఐ కార్యాలయంలో సిఐ రామలింగారెడ్డి కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ ఐ సి డి ఎస్ కార్యాలయంలో సిడిపిఓ విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ మరియు సిపిఎం సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయా పార్టీల అధ్యక్షులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో జూనియర్ కళాశాలలో ఆయాసం అధిపతులు జాతీయ జెండా ఎగరవేసి ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుకున్నారు.



మఠంపల్లి : మండకేంద్రంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్ ఆగస్టు పదిహేను సందర్భంగా మంగళవారం జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్, సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి,సిఐటియుమండల కన్వీనర్ సయ్యద్ రన్ మియా, గిరిజన సంఘం మండల అధ్యక్షులు ఆర్ వినోద్ నాయక్,మండల కమిటీ సభ్యులు పొడిచెట్టి రాము,చారి రమేష్, శీను తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రం శ్రీ రాఘవేంద్ర జూనియర్ కళాశాలలో 77 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ తీగుళ్ల శ్రీనివాస్ ప్రిన్సిపాల్ నెల్లుట్ల రాజు పతాకావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ నెల్లుట్ల రాజు తండ్రి నెల్లుట్ల సోమయ్య జ్ఞాపకార్థం బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సంగేపాక ప్రభాకర్, అధ్యాపకులు సురేందర్, వీరన్న, లింగయ్య, సైదులు, శంకర్, మౌనిక మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై పి పరమేష్, మునిసిపల్ కార్యాలయంలో చైర్మన్ చందమల్ల జయబాబు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ నాగండ్ల శ్రీధర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లకుమల్ల జ్యోతి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సురగి సైదులు, పిఏసిఎస్ నేరేడుచర్ల లో చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి, శాఖ గ్రంథాలయంలో చైర్మన్ మార్కండేయులు, సిఐటియు భవన నిర్మాణ కార్యాలయంలో పారేపల్లి శేఖర్ రావు, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, కాంగ్రెస్ కార్యాలయంలో కొడతం చిన్న వెంకటరెడ్డి, జనసేన కార్యాలయంలో హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కోదమగుండ్ల నగేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధనుంజయ నాయుడు, వల్లం శెట్ల రమేష్ బాబు, ఆకారపు. వెంకటేశ్వర్లు, రాచకొండ రామ్మోహన్ రావు, చిత్తలూరి సైదులు, కొనతం ఆదిరెడ్డి ,ఇంజమూరి రాములు, కట్టా కళావతి, బుడిగ చంద్రయ్య గౌడ్ ,సులువ యాదగిరి ,గంట సైదులు, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాయని గూడెం గ్రామ సమీపంలోని వికాస్ ఫార్మసీ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జేఎన్టీయూహెచ్ పిలుపుమేరకు 'మేరా మాత మేరా దేశ్' అన్న నినాదంలో భాగంగా స్థానిక వికాస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ అవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిషోర్ కుమార్, దేవులపల్లి వినయ్ కుమార్ ,డాక్టర్ నీలిమ, శాంతి, నవీన్, సుజాత, నటేష్ ,అరవింద్ ,టి శ్రీనివాసరావు, భవాని, ఆదిలక్ష్మి ,మహేష్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఎంపీపీ బిరవోలు రవీందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జీడి బిక్షం, వైస్ ఎంపీపీ, సీఈవో, ఎంపీడీవో, ఎంఈఓ, ఎంపీ ఓ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ సాయుధ పోరాట యోధులు సారగుండ్ల వెంకులు మృతి

- ఎర్రజెండా కప్పి నివాళులర్పించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి



నవ తెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ సాయుధ పోరాట యోధులు సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సార గుండ్ల వెంకులు (94) గుండెపోటుతో తన నివాసంలో మృతి చెందారు.మంగళవారం స్థానిక ముత్యాలమ్మ గుడి సమీపం లోని వెంకులు నివాసంలో భౌతిక కాయం పై సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ఎర్ర జెండా కప్పి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకులు నాడు జరిగిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం లతో కలిసి నాటి పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారని కొనియాడారు. చనిపోయేంతవరకు నీతిగా, నిజాయితీగా జీవించారని పేర్కొన్నారు. అనేక ఆటుపోట్లు వచ్చినప్పటికీ చివరి వరకు సిపిఎం లో కొనసాగుతూ సూర్యాపేట పట్టణంలో పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని తెలిపారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోఎన్నో ఇబ్బందులు పెట్టినప్పటికీ మొక్కవోని ధైర్యంతో కృష్ణ టాకీస్ ఏరియాలో పార్టీని అగ్ర భాగాన నడపడంలో సార గుండ్ల వెంకులు చేసిన కృషి మరువలేనిదని ఆయన కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టి పెళ్లి సైదులు, కోట గోపి, వన్ టౌన్ కార్యదర్శి ఎల్గూరి గోవింద్, జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, నాయకులు వల్లపు దాసు సాయికుమార్, చెరుకు సత్యం, మామిడి సుందరయ్య, అర్వపల్లి లింగయ్య, షేక్ సైదులు, షేక్ జహంగీర్, మామిడి పుల్లయ్యటిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, ఆకుల లవకుశ, కోడి సైదులు,సార గుండ్ల మాణిక్యమ్మ, బొమ్మిడి లక్ష్మీనారాయణ, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే లక్ష్యం

- ఉచిత త్రాగునీరు ప్రారంభం



నవతెలంగాణ-పెన్‌పహాడ్

గ్రామాభివృద్ధే లక్ష్యమని మండలంలోని లింగాల గ్రామ సర్పంచ్ మామిడి వెంకన్న అన్నారు. గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను గతంలో ప్రైవేటు వ్యక్తులకు లీజుకు తీసుకొని త్రాగునీటిని నిర్ణీత ధరకు విక్రయిస్తుండగా మంగళవారం నుండి తమ సొంత నిధులతో ఉచితంగా త్రాగునీరు పంపిణీని ఆయన ప్రారంభించారు. ఇకపై త్రాగునీరు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని, గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం పంచాయతీ కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ నాయక్, కార్మికులు రణపంగ వెంకన్న, బోల్లం నాగరాజు, నాయకులు దాచేపల్లి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి

- మహనీయుల త్యాగం మరువలేనిది.
- స్వతంత్ర ఫలాలు అందరికి అందాలి
- కలెక్టర్ ఎస్.వెంకట్రావు



నవ తెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

జిల్లా అభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావ్ అన్నారు. 77 స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, ఏ. వెంకట్ రెడ్డి లతో కలసి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా పోలీస్ వందనం స్వీకరించి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన అందరికి అందించటడం, అభివృద్ధే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని అన్నారు. స్వతంత్ర ఉద్యమంలో మహనీయుల చరిత్ర , వారి సేవలు ఎప్పటికి మారువరాదని యువతకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు ఈ సందర్భంగా అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సి.ఈ. ఓ సురేష్, పీడీ కిరణ్ కుమార్, సి.పి.ఓ జి. వెంకటేశ్వర్లు, డి.ఏ.ఓ రామారావు నాయక్, డి.హెచ్.ఓ శ్రీధర్ గౌడ్, పి.డి. ఐసీడీఎస్ జ్యోతి పద్మ, బి.సి.వెల్ఫేర్ అధికారి అనసూర్య, డి టి డబ్ల్యూ ఓ శంకర్, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి సన్మానం



నవతెలంగాణ- నేరేడుచర్ల

మండలంలోని కల్లూరు ఆవాస గ్రామమైన లాల్‌లక్ష్మీపురం గ్రామ పంచాయతీగా ఎర్పాటు చేసినందుకు ఆగ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పర్వతం పరమేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సైది రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు గంజాయి సైదులు, పర్వతం లక్ష్మయ్య ,అనంతు రాంబాబు, బాణాల రాంబాబు ,ఎదురుగట్ల జనయ్య, వానరాసి శ్రీరామ్, రామ్మూర్తి, వెంకన్న, చంద్రగిరి, గమానెలు, అనిల్, వినోద్, సైదులు తదితర్లు పాల్గొన్నారు.

'రైతు రాజు అయ్యేదెప్పుడు'

నూతనకల్ : 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో దేశానికి వెన్నుముక అయినా రైతు రాజు అయ్యేది ఎప్పుడు అని విద్యావేత్త యువరైతు ఇమ్మారెడ్డి రాజ బహదూర్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం మండల కేంద్రంలో తన వ్యవసాయ క్షేత్రంలో రైతులతో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతు రాజు కావాలి, జై జవాన్, జై కిసాన్ అనే నినాదాలు పచ్చటి మొక్కలు నాటి రాశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సైనికునికి రైతుకు అంతే గౌరవం దక్కాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు .

ముదిగొండ సాయిలుశంకర్‌కు సన్మానం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

దేశప్రజల భద్రత కోసం 30 ఏండ్లు ఆర్మీ లో సేవలందించిన ఆలేరు పట్టణానికి చెందిన ముదిగొండ సాయిలు శంకర్‌ని స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని, ఆలేరు వాసవి పరపతి సంఘం అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్ ఐడియా, ప్రధాన కార్యదర్శి సారాబు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పవర్ శ్రీనివాస్ ,తోట ప్రశాంత్, బెల్దే సంతోష్ ,సముద్రాల వేణు , బెల్దే శ్రీధర్ , నాగ బండి నాగేందర్, జిలాల్ శ్రీనివాస్, బచ్చు మణికంఠ పాల్గొన్నారు.

బాధితులకు రూ. 30 వేల ఆర్థిక సాయం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని అనాజీపురం గ్రామంలో భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ అనారోగ్యం, కిడ్నీ సమస్యతో బాధపడుతున్న బొల్లెపల్లి నవీన్ కుమార్ కి రూ.20వేల ర్థిక సహాయం అందజేశారు. అతనితోపాటుగా దయ్యాల జయమ్మ కి కాలు విరగడంతో ఆమెకు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏదునూరి ప్రేమలత, మల్లేశం గ్రామ ఎంపీటీసీ గునుగుంట్ల కల్పనా శ్రీనివాస్, గ్రామ ఉపసర్పంచ్ మైలారం వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వెలిశాల మురళి, గ్రామ వార్డు మెంబర్లు వెలిశాల కృష్ణ, గోగు శ్రీనివాస్, మామిడాల శ్రీనివాస్, పిట్టల వెంకటేశం, బొల్లపల్లి పరమేష్ పాల్గొన్నారు.

దేశ స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

నవతెలంగాణ - భువనగిరి



దేశ స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించుకుందామని దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు ఉండాలన్న, ప్రజల హక్కులు కాపాడాలన్న, ఉన్న చట్టాలు ఉండాలన్న కేంద్రంలో బీజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపవలసిన అవసరం ఏర్పడిందని ప్రజలంతా దానికి సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ లు సంయుక్తంగా పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి భువనగిరి పట్టణంలోని జగ్జీవన్ రామ్ విగ్రహం దగ్గర ఆయా సంఘాల ఆధ్వర్యంలో నాటి స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో ఈ దేశాన్ని రక్షించుకుందాం, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం అనే నినాదంతో జనజాగరణ కార్యక్రమంలో భాగంగా ఆట-పాట-మాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర భారతావనికి 76 పూర్తి అయి 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతున్న వేళలో ప్రజలలో స్వాతంత్ర ఉత్సాహం లేదన్నారు. మండుతున్న మణిపూర్‌లో నడిబజారులో వస్త్రాపహరణానికి బలవుతున్నది మహిళలే అన్నారు. మోడీ వ్యతిరేక విధానాలపై కార్మికులు కర్షకులు వ్యవసాయ కూలీలు పేదలు ఐక్యంగా పోరాటాలకు నాటి స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో ముందుండి నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు కొలుపుల వివేకానంద , పట్టణ కన్వీనర్ గంధమల్ల మాతయ్య, ప్రజా సంఘాల నాయకులు బోడా హనుమంతు, బందెల ఎల్లయ్య, బొల్లెపల్లి స్వామి, పాలడుగు రవి పాల్గొన్నారు.



వలిగొండ : మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద, కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికుల వ్యతిరేకవిధానాలకు నీరసంగా సోమవారం రాత్రి స్థానిక ఎంపీడీఓ ఆఫీస్ ఎదుట సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో జనజాగారణ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి ,తూర్కపల్లి. సురేందర్, వ్యవసాయకార్మిక సంగం జిల్లా సహాయకార్యదర్శి, సిరిపంగి. స్వామి, రైతు సంఘం జిల్లా సహాయకార్యదర్శి :కందాడి. సత్తిరెడ్డిమాట్లాడు తూబీజేపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 9సంవత్సరాలకాలంలో స్వాతంత్ర రాకముందు కార్మికులు పోరాడి సాధించుకున్నా చట్టాలను రద్దు చేసి 4లేబర్ కోడ్ లను తీసుకొచ్చి పెటిందన్నారు. చట్టాలను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మండలనాయకులు :కల్కురి. రాంచంద్రం, కొండే. నర్సింహా,దేశపాక. రవి చేగురి. నాగేష్, గంగాపురం. సురేందర్ అంజయ్య, సింగారం. వెంకటేష్, ఎడవెల్లి. ఎల్లమ్మయ, తాళ్ల. సత్తయ్య దశరథ, యాదయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

గూడూరు సత్తిరెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగి చిన్నతనంలో కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితులై సీపీఐ(ఎం)లో చేరి అనేక ప్రజా సమస్యలపై ఉద్యమించి చివరి వరకు ప్రజల కోసం పనిచేసి మరణించిన అమరజీవి గూడూరు సత్తిరెడ్డి ఆశయాలను కొనసాగించేందుకు కృషి చేద్దామని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు అన్నారు. మంగళవారం గూడూరు సత్తిరెడ్డి 11వ వర్ధంతి ఏదుల్లగూడెం గ్రామంలో ఆయన స్మారక స్థూపం వద్ద నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం నాయకులు మాట్లాడుతూ గూడూరు సత్తిరెడ్డి భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగిన నిరంతరం పేదల, వ్యవసాయ కూలీల, కార్మికుల,రైతుల సమస్యల పరిష్కారం కోసం పని చేశారని అన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కార పోరాటాలు నిర్వహించుదామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జెండావిష్కరణను మండల కార్యదర్శి వర్గ సభ్యులు సీనియర్ నాయకులు చీర్క శ్రీశైలం రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, కూర శ్రీనివాస్, కల్కూరి రామచందర్,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం,కవిడే సురేష్, పార్టీ శాఖ కార్యదర్శి నర్సింహ, నాయకులు ఉండాడి పాపయ్య,దండెం నర్సిరెడ్డి,రేపాక ముత్యాలు, వట్టిపల్లి చంద్రయ్య, దేశపాక బాబు,శీనయ్య,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



స్కూల్ స్వీపర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

స్కూల్ స్వీపర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్వీపర్ల సంఘం అధ్యక్షులు గాదె చంద్రయ్య ఆధ్వర్యంలోమంగళవారం జెడ్పీచైర్మెన్‌ఎలిమినేటి సందీప్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్, యాదగిరిగుట్ట జెడ్పీటీసీ తోటకూర అనురాధ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ స్వీపర్ లు పడుతున్న ఇబ్బందులను వారికి వివరించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిపార్ల సంఘం అధ్యక్షులు గాదె చంద్రయ్య, స్వీపర్లు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు పాఠశాలతో ముడిపడి ఉంది

నవ తెలంగాణ -ఆలేరుటౌన్

విద్యార్థుల భవిష్యత్ పాఠశాలతో ముడిపడి ఉందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదివేల రూపాయల విలువైన పుస్తకాలు లైబ్రరీకి అందజేశారు. 20వేల రూపాయల విలువైన ఫర్నిచర్ వారి తల్లిదండ్రుల పేరు మీద పాఠశాలకు ఇచ్చారు . ఈ సందర్భంగా విద్యార్థులను ద్వేషించే ఆయన మాట్లాడారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. బాల్యం తిరిగి రానిదని, సద్వినియోగం చేసుకోవాలని, భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. పాఠశాల స్టేజి వేదిక, పై కప్పు షెడ్డు పాఠశాల కమిటీ కోరగా, జనవరి లోపు అందేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ సూర్యనారాయణ ఉపాధ్యాయులు ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

యాదవ సంఘం జిల్లా అధ్యక్షునిగా సత్యం యాదవ్

- వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుండెబోయిన అయోధ్య యాదవ్



నవతెలంగాణ- యాదగిరిగుట్ట

అఖిలభారత యాదవ మహాసభ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షునిగా చుక్కల సత్యనారాయణ యాదవ్ ను వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుండెబోయిన అయోధ్య యాదవ్ ను నియమించినట్లు మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబురావు యాదవ్,జాతీయ ప్రధాన కార్యదర్శి రాజబోయిన లక్ష్మణ్ యాదవులు ప్రకటించారు.బుధవారం హైదరాబాదులోని అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యాలయంలో వారి ఇరువురికి నియామక పత్రాలు అందజేశారు .ఈ సందర్భంగా సత్యం యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షులు గా నియమించినందుకు యాదవ సోదరులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల మల్లేష్ యాదవ్ ,రాజేందర్ యాదవ్ ,ప్రధాన కార్యదర్శి ఎడ్ల బాబురావు యాదవ్ ,కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్ ,యూత్ ప్రెసిడెంట్ రవీందర్ యాదవ్ ,జిల్లా నాయకులు ముక్కామల దుర్గయ్య ,జంగా శ్రీను ,మల్లికార్జున్, గుండెబోయిన వెంకటేష్ ,ఈదుదుల ఐలయ్య ,నల్ల గణేష్ ,మెరుగు బాలకృష్ణ యాదవ్ ,మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

బాపూజీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని నిజం చేయాలి

- జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ గొంగిడి సునీత
- జెండా ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించిన విప్

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మహనీయుల ఆదర్శాల స్ఫూర్తితో వారి అడుగు జాడలలో పయనిస్తూ పూజ్య బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేయాలని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ 77వ వేడుకలను కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థకు సంబంధించి 2750 స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ.169 కోట్ల రూపాయల బ్యాంకు రుణాలు, మెప్మా సంబంధించి 310 సంఘాలకు రూ.30 కోట్ల 10 లక్షల రూపాయల రుణాలు, వీధి వ్యాపారులకు సంబంధించి వ్యక్తిగత రుణాల కింద 2 కోట్ల 78 లక్షలు మంజూరు చేయగా అందజేశారు. ప్రభుత్వం వివిధ రంగాలకు కేటాయించిన నిధులు, అభివృద్ధిపై వివరించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉద్యానవన, రోడ్లు భవనాలు, మహిళా శిశు సంక్షేమం ఎస్సీ, మైనారిటీ సంక్షేమం, నీటిపారుదల, సహకార, మత్స్యశాఖ, పశుసంవర్ధక, వైద్య ఆరోగ్య, గ్రామీణ అభివృద్ధి, మెప్మా విద్యాశాఖ, తదితర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కరరావు, మున్సిపల్ చైర్మెన్ ఆంజనేయులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అమరేందర్, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి



యాదవ్, జెడ్పీటీసీలు సుబ్బురు బీరు మల్లయ్య, తోటకూర అనురాధ, కాంగ్రెస్ జెడ్పి ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ప్రజలు, పాల్గొన్నారు.

భువనగిరి : స్వాతంత్ర్యం దినోత్సవం పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు ప్రాంగణములో జాతీయ పతాకాన్ని ఇంచార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. మారుతి దేవి ఆవిష్కరించారు. న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు నాగారం అంజయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతీ వ్యవస్థ ప్రతిభావంతంగా, ప్రభావ వంతంగా పని చేసినప్పుడే ప్రజలకు సత్వర ఫలితాలు అందుతాయన్నారు. న్యాయవాదులకు ,సిబ్బందికి నిర్వహించిన ఆటల పోటీలు, దేశ భక్తి పాటల పోటీలలో గెలుపొందినవారకి బహుమతులు అందజేశారు. కార్యాక్రమములో భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి మరియు ఇంచార్జి కార్యదర్శి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కె. మురళి మోహన్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, స్పెషల్ మాజిస్ట్రేట్ జావిద్, జిల్లా న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, కార్యదర్శి కె. వెంకట్ రెడ్డి, అనిల్, ఏఓలు గంగ రాజు, రాఘవరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆర్డీఓ కార్యాలయంలో డీఏఓ శ్రీనివాసులు జాతీయ జెండావిష్కరించారు. ఎంపీడీఓకార్యాలయంలో ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ మొగులయ్య, మున్సిపల్‌కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, సీపీఐ(ఎం) మండలకార్యాలయంలో మండలకార్యదర్శి గంగదేవి సైదులు, సీపీఐ(ఎం) పట్టణ కార్యాలయంలో



పట్టణకార్యదర్శి బండారు నర్సింహ, సింగిల్‌విండో కార్యాలయంలో సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, గురుకుల బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ సరోజమ్మ, గౌడసంఘం ముందు గౌడసంఘం అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్యగౌడ్, ప్రభుత్వ ఆసుపత్రి ముందు డాక్టర్ పాండురంగం, ప్రభుత్వ విద్యాసంస్థల ముందు ప్రధానోపాధ్యాయుళ్ల, ప్రయివేట్ విద్యాసంస్థల ముందు ఆయా విద్యాసంస్థల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాళ్ల జాతీయ పతాకాలు ఎగురవేశారు.

చౌటుప్పల్‌రూరల్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, ఎంపీడీవో సందీప్ కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ తాసిల్దార్ దువ్వ శ్రీనివాస్ కుమార్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఏసీపీ మొగిలయ్య,సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దేవేందర్, సీసీఎస్ కార్యాలయంలో చింతల దామోదర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్లో మార్కెట్ కార్యదర్శి ఎండి ఫసియుద్దీన్,మిషన్ భగీరథ కార్యాలయంలో ఈఈ,నేలపట్ల చేనేత సహకార సంఘంలో ఇన్‌చార్జ్ అధ్యక్షులు డీసీసీబీమాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ నేత,కొయ్యలగూడెం చేనేత సహకార సంఘంలో అధ్యక్షులు గడ్డం జయశంకర్,మేనేజర్ గంజి మార్కండేయ జాతీయ జెండాలను ఆవిష్కరింపజేశారు. మండలంలోని వివిధ గ్రామపంచాయతీ కార్యాలయలల్లో స్థానిక సర్పంచులు ,ఎంపీటీసీలు జెండా వందనం కార్యక్రమంలో పాల్గొన్నారు.దండు మల్కాపురం గ్రామంలో శ్రీ ఆందోల్ మాత ట్రాక్టర్స్ ఓనర్స్ కం డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్యదర్శి మీసాల రవి,మినీ గూడ్స్ ట్రావెల్స్



అసోసియేషన్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు ఎండి పాషా,జొన్నగంటి దేవయ్య జాతీయ జెండాలను ఎగరవేశారు. అనంతరం పిల్లలకు చాక్లెట్లు పంపిణీ చేశారు.

యాదగిరిగుట్ట రూరల్ : యాదగిరిగుట్ట ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, జెడ్పీటీసీతోటకూర అనురాధ బీరయ్య, ఎంపీడీవో ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.మండలంలోని పెద్ద కందుకూరు గ్రామంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమగాని రాములు, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.మండలంలోని మాసాయిపేట గ్రామంలో జెండాను సర్పంచ్ వంటేరు సువర్ణ ఇంద్రసేనారెడ్డి ఆవిష్కరించారు. ఉప సర్పంచ్ వాకిటి అమృత కిష్టయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గుణగంటి బాబురావు, బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బండ బాల సిద్దులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.యాదగిరిగుట్ట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి షేక్ ఉస్మాన్ షరీఫ్, కోశాధికారి ఎక్కలదేవి భాస్కర్ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని తాళ్ల గూడెం గ్రామంలో సర్పంచ్ ఈదులకంటి భాస్కర్ జెండాను ఆవిష్కరించారు.మండలంలోని చొల్లేరు గ్రామంలో సర్పంచ్ తోటకూర బీరయ్య జెండాను ఆవిష్కరించారు. పిఎసిఎస్ డైరెక్టర్ గడ్డమీద శ్రీనివాస్, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో..

మండలంలోని పెద్ద కందుకూరు గ్రామంలో మంగళవారం సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు, సర్పంచ్ భీమగాని రాములు, సిపిఎం మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి, గ్రామ శాఖ కార్యదర్శి కాల్నే స్వామి, జమ్ము వెంకటేష్, జోగు శ్రీనివాస్, కాల్నే వెంకటేష్, జమ్ముసిద్దులు, గుర్రం కిష్టయ్య, గుర్రం కిషన్ తదితరులు పాల్గొన్నారు.

వెూత్కూరు: మండలకేంద్రంలో ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీ నర్సింహారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, తహసీల్దార్ రాంప్రసాద్, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి, ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జి.లక్ష్మీ నర్సింహారెడ్డి, ఏవో కె.స్వప్న, అగ్నిమాపక కేంద్రం ఫైర్ ఆఫీసర్ సాయిదీపక్, వైద్యాధికారి హేమంత్ కుమార్, ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్, ట్రాన్స్ కో ఏఈ హుస్సేన్, గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి, హెచ్ఎం ఇ.రాంప్రసాద్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎస్ఎన్.చారి, సీడీపీవో జ్యోత్స్న, వెటర్నరీ ఏడీ మోతీలాల్, వార్డెన్లు రమణారెడ్డి, ప్రసన్న, జ్యోతి, కస్తూర్బా ఎస్వో యాదమ్మ, బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.వెంకటస్వామి, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రభుజస్టిస్, సర్పంచులు తమ తమ కార్యాలయాల ఎదుట జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ బి.వెంకటయ్య, కమిషనర్ సి. శ్రీకాంత్, ఎంపీడీవో పోరెడ్డి మనోహర్‌రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి, ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, కౌన్సిలర్ బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, రైతుబంధు మండల అధ్యక్షుడు కొండా సోమల్లు తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ



మండల, పట్టణ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, వంగాల సత్యనారాయణ, బయ్యని రాజు, గౌరు శ్రీనివాస్, దామరోజు సత్యనారాయణచారి, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మొగుళ్లపల్లి సోమయ్య, గీత కార్మిక సొసైటీ అధ్యక్షుడు బీను సత్తయ్య, ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు, ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చీమల వీరస్వామి, బీసీడబ్ల్యుయూ అధ్యక్షుడు ఎస్ కె. శ్రీను, టైలర్స్ యూనియన్ అధ్యక్షుడు జిల్లా రవి జాతీయ జెండాలు ఎగురవేశారు.

భూదాన్‌పోచంపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బాలశంకర్ తాసిల్దార్ కార్యాలయంలో వీరబాయి మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస రామనంద తీర్థయా యూనివర్సిటీలో పోలీస్ స్టేషన్ ఎస్ఐ విక్రం రెడ్డి విద్యుత్ కార్యాలయంలో గ్రంథాలయంలోచైర్మెన్ సీత భాస్కర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు పాక్ మల్లేష బిఆర్ఎస్ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు పార్టీ సుధాకర్ రెడ్డ ఆయా గ్రామ పంచాయతీలు వార్డు యువజన సంఘాల నాయకులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెండా ఎగరవేశాలు ,శాంతినికేతన్ పాఠశాల విద్యార్థుల జాతీయ నాయకుల వేషధారణలు మహాత్మా గాంధీ.అంబేద్కర్ సుభాష్ చంద్ర బోస్.భరతమాత అల్లూరి సీతారామరాజు రైతు సైనికుల వేషధారణలో చిన్నారుల . చౌటుప్పల్ చౌరస్తా భువనగిరి నేతాజీ చౌరస్తాలో విద్యార్థినీ విద్యార్థులు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి



కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎడ్ల తిరుమలరెడ్డి కే దామోదర్ రెడ్డి ఉపాధ్యాయులు శ్యామల లలిత సంధ్య సుధా శారద రవళి సంతోష సునీత అంకిత రమ్య వర్షిత తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్: మండలంలో సారాజిపేట, మందనపల్లి , రాఘవాపురం, తూర్పు గూడెం గ్రామాలలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన సుభాష్ చంద్రబోస్ భగత్ సింగ్ గాంధీ నెహ్రూ సర్దార్ వల్లభాయ్ పటేల్ తదితర జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు లు బండ పద్మ పర్వతాలు, వంగాల శ్రీశైలం, బక్క రాంప్రసాద్, కోటగిరి పండరి ,ఎంపీటీసీ బత్తుల నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ కంతి మహేందర్ ,జంపాల సత్యనారాయణ ,పరిధి పద్మ ,ప్రేమ సేవ సదనం సంస్థ సభ్యులు కుర్షిదు పాష, నాయకులు రచ్చ రామ నరసయ్య ,మురిగాడి అశోక్ పసుపుల సురేష్ ,సుంచు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట పట్టణంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.కొండపైన దేవస్థానం ఈవో గీతా రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు .స్థానిక పోలీస్ స్టేషన్లో ఏసీపి శివరాం రెడ్డి జండా ఎగరవేశారు .గుండ్లపల్లి గ్రామంలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ను సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ఆవిష్కరించారు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూడా జండా ఆవిష్కరణ జరిగింది మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ ఏరుకల సుదా హెమెందర్ గౌడ్ ఆవిష్కరించారు .ఆయా కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజాసంఘాల నాయకులు



పాల్గొన్నారు.వతెలంగాణ- వలిగొండ రూరల్

మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వప్రయివేటు కార్యాలయాలలో మంగళవారం స్వతంత్రదినోత్సవం సందర్భముగా త్రివర్ణ పతాకాలని ఎగురవేశారు. రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో,వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో,వివిధ కార్మిక సంఘాల ఆధ్వరంలో త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. టేకుల సోమవారం గ్రామంలో సర్పంచ్ చేగురి బిక్షపతి, మాందాపురంలో సోలిపురం సాగర్ రెడ్డి, అక్కంపల్లి గ్రామంలో ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి, ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత తన ఇంటి వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. టేకుల సోమవారం గ్రామంలో చేగురి మల్లేశం యువసేన ఆధ్వర్యంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు విద్యార్థులకు 50వేల రూపాయల అందించారు. ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పహిల్వాన్ పురం పాఠశాల విద్యార్థులకు పదివేల రూపాయల బహుమతులను అందజేశారు. ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు మాందాపురం సర్పంచ్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్, అంగన్వాడి టీచర్స్, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలేరు టౌన్ : నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి పట్టణం నాలుగో వార్డ్ బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం లో మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్ తో కలిసి జండా ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ఆలేరు మాజీ శాసనసభ్యులు, జిల్లా జెడ్పి ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ తో కలిసి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్రెడ్డి హాజరై జెండా ఆవిష్కరించారు. పిఎసిఎస్ కార్యాలయంలో పిఎసిఎస్ చైర్మన్ మొగల్గాని మల్లేశం జండా



ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు, యువజన సంఘాలు, కుల సంఘాల కార్యాలయాల వద్ద అధికారులు జెండా ఆవిష్కరించారు. ఫ్రెండ్స్ క్లబ్ వద్ద చైర్మన్ పూల నాగయ్య జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టిఏ సభ్యులు పంతం కృష్ణ, నీలం పద్మా వెంకటస్వామి , ఎలుగల స్వామి, ఎలుగల ఆంజనేయులు, యే లుగల కుమారస్వామి, సీసా శివ ,బరిగే వెంకటేష్, బింగి గణేష్, యువజన సంఘాల సభ్యులు , కుల సంఘాల సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినారు. సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ యెర్కల సుధాకర్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీధర్ ,స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై యుగంధర్, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ సతీష్, బీబీనగర్ ఏయిమ్స్ ప్రాంగణంలో డైరెక్టర్ వికాస్ బాటియ లు జాతీయ జెండాలను ఆవిష్కరించినారు. అలాగే వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల్లో తోపాటు రాజకీయ పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గోలి ప్రణీత పింగళ్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష ,కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు నారగోని మహేష్ గౌడ్ ,నాయకులు పాల్గొన్నారు.

పోరాటాలకు అడ్డ టంగుటూరు గడ్డ

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరు రూరల్

ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే పోరాటాలకు అడ్డ టంగుటూరు గడ్డ అన్న పేరు గతం నుండి వస్తుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం మండలంలోని టంగుటూరు గ్రామంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం లో జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు .ఒక్కసారి ఆలేరు శాసనసభ్యులుగా ఆశీర్వదిస్తే ఇంకా పెద్ద ఎత్తున సేవలు చేస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధ మల్ల అశోక్, సర్పంచ్ సమరసింహారెడ్డి ,మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు,



పార్టీ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, గ్రామ శాఖ అధ్యక్షుడు మద్దూరి ఐలయ్య, ఎంపీటీసీ బత్తుల నరేందర్ రెడ్డి ,కౌన్సిలర్ శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ సాగర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ కూల నర్సింలు, నాయకులు ఎగి డి శ్రీశైలం, ఉప్పలయ్య, సతీష్, గణేష్, కృష్ణమూర్తి ,మల్లేష్, శ్రీను ,నరేష్, శ్రీధర్ ,స్వర్ణలత ,దీప తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నరసయ్య మృతి

నవతెలంగాణ- ఆలేరు రూరల్



మండలంలోని గొలనుకొండ గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నేత చిట్యాల నరసయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం పార్థివదేహానికి మాజీ సర్పంచ్ జూకంటి పోలు ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ నరసయ్య 36 సంవత్సరాల నుండి కమ్యూనిస్టు పార్టీ లో అప్పటి ఎంపీపీ ఎట్టయ్య అడుగుజాడల్లో నడుస్తూ కూలి రేట్ల పోరాటం ఉద్యమంలో ముందు ఉండేవాడని తెలిపారు వారి మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మగంటి లక్ష్మీనారాయణ, కే దావతులక్ష్మి, ఉప్పలయ్య ,లక్ష్మయ్య ,లక్ష్మి ,అంది అంజయ్య తదితరులుపాల్గొన్నారు.

జలమయమైన అండర్ పాస్

నవతెలంగాణ -వలిగొండ రూరల్

వలిగొండ మండల పరిధిలోని మాందాపురం గ్రామంలో ఉన్న అండర్ పాస్ రైల్వే బ్రిడ్జి గేటు నెంబర్ 12 దగ్గర మంగళవారం ధర్నా నిర్వహించారు. వర్షపు నీళ్ళు నీళ్ల నిలవడం, చుట్టుపక్కల రైతుల పొలాల నుండి వచ్చే ఊట నీరు చేరుతుండడంతో ఎక్కువ మొత్తంలో నీరు నిలవడంతో ఈ మార్గం గుండా రాకపోకలు సాగించడం ఇబ్బందికరంగా మారిందన్నారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు చొరవ తీసుకొని నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి, సోలిపురం ఉపేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుసంగి రాములు, బోయపల్లి శ్రీనివాస్ రెడ్డి, యాదిరెడ్డి, సోమిరెడ్డి, పల్సం బుజ్జి రాజు, స్వామి, లావణ్య, పద్మ, పావని పాల్గొన్నారు.

ఎటేల్లి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- రామన్నపేట

రామన్నపేట పట్టణానికి చెందిన సూర్య ప్రభంజనం ఎడిటర్ ఎటేల్లి శ్రీనివాస్ జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై శ్రీనివాస్ తో కేక్ కట్ చేహించి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోదాసు పృధ్వీరాజ్, జేల్లా వెంకటేష్, ఎంపీటీసీ రెహన్, ఎండి అక్రమ్, రచ్చ రమేష్, కోట సుధాకర్, పాండు రంగాచారి, మోటే రమేష్, కొమ్ము శేఖర్, వైద్యం సాయి, నోముల ప్రవీణ్, సర్వీ సతీశ్, రాపోలు ఉపేందర్, రేఖ మహేష్, కేశవాదాసు ఉదయ్, కేశవాదాసు సునీల్, సుర్వీ రమేష్, నోముల విష్ణు, గోదాసు శ్రీను, చింతల కృష్ణ, జవ్వాజి శ్రీకాంత్, మోటే బక్కులు, తెల్ల శేఖర్, పల్లపు రవి, మంద్ర నరేష్ బుల్లెట్, వీరామల్లు, చారి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి మహేందర్‌కు సన్మానం

నవతెలంగాణ- ఆలేరు రూరల్

మందనపల్లి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న మహేందర్ కి ఉద్యోగం రెగ్యులరేషన్ ప్రభుత్వ ఉద్యోగిగా నియమితులు కావడంతో గ్రామపంచాయతీ పలకవర్గం మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణంలో శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటగిరి పండరి ,ఉపసర్పంచ్ జంపాల సత్యనారాయణ, వార్డ్ మెంబర్లు నోముల భాస్కర్, బండి కలమ్మ, సుంచు సంతోష ,ఉట్కూరి బాలరాజు ,పంగ కిషన్ ,కడగంచి పద్మ ,లక్ష్మి, సుంచు మహేందర్, రాము తదితరులు పాల్గొన్నారు.

మాందాపురం వాసికి ఘన సన్మానం

నవ తెలంగాణ- వలిగొండ రూరల్

మండలంలోని మాందాపురం కు చెందిన ఎర్ర శ్రీనివాస్ రెడ్డి ఇటీవల డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా మంగళవారం సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని గ్రామస్థులు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో సోలిపురం ఉపేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుసంగి రాములు, కుసంగి స్వామీ, కౌకుంట్ల సోమిరెడ్డి, ఆవుల రామ్ మూర్తి, దేప వెంకట్ రెడ్డి, పలుసం బుచ్చిరాజు, సిరికొండ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ సభ్యునికి ఆర్థిక సహాయం అందజేత

నవ తెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన ప్రెస్ క్లబ్ సభ్యుడు ముశం శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందగా మెరుగైన వైద్యం కోసం సభ్యుల సహకారంతో అందించిన రూ. 30 వేలను మంగళవారం శ్రీనివాస్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎస్ఎన్. చారి, ప్రధాన కార్యదర్శి మోత్కూర్ ప్రదీప్ శర్మ గౌరవ సలహాదారులు కాయితాల నర్సిరెడ్డి, ఎలిమినేటి జహంగీర్, సహాయ కార్యదర్శి పంగ నర్సింగరావు ,కోశాధికారి ధబ్బేటి సోంబాబు, సభ్యులు ఆకవరం శ్రీనివాస్ చారి, మాశెట్టి వెంకన్న, డబ్బేటి రమేష్, చేపూరి అనిల్ ,బొడిగె శ్రీహరి ,సైమన్ ప్రసాద్, షాకీర్, కూరెళ్ళ వెంకట్, విష్ణు, అవిశెట్టి యాదగిరి, రాకేష్ ,బోయిని వెంకట్, గోవర్ధన్ రెడ్డి ,నాగరాజు ,మోత్కూర్ రమేష్, వారాల నరేష్ ,జిట్ట రాములు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటుదాం

నవతెలంగాణ -చివ్వేంల

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదామని డాక్టర్ తాళ్లపాటి సుధాకర్ అన్నారు. మంగళవారం మండలంలోని గుంజలూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,ప్రాథమిక పాఠశాలలో టాప్ గ్రో ప్లాంటేషన్ డ్రైవ్,డాక్టర్ సుధాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామాలలో వ్యవసాయం అనుబంధ కార్యక్రమాలు సామాజిక సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుంకరి లక్ష్మమ్మ హనుమంతరావు, శ్రీరామ ట్రేడర్స్ ప్రొప్రైటర్ మున్న రమేష్ , సాయి, లింగస్వామి ,ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ సుధాకర్ , అనిల్ కుమార్ , ఏ స్ యం సురేష్ , యస్ వో నరేందర్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ -భువనగిరి రూరల్





భారత 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జెడ్పీ కార్యాలయంలో జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి జెండాను ఆవిష్కరించి, మాట్లాడారు. జె కార్యాలయంలో జెండా వందన కార్యక్రమానికి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్, జెడ్పీటీసీలు సుబ్బురు బీరు మల్లయ్య, తోటకూర అనురాధ, జెడ్పిసిఈఓ కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మోడీ శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఎంపీడీవో కార్యాలయంలో భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుబ్బులు బీరు మల్లయ్య, ఎంపీడీవో గుత్తా నరేందర్ రెడ్డి, ఎంపిటిసి లో పోరం మండల అధ్యక్షులు సామల వెంకటేష్, ఎంపీటీసీలు రాసాల మల్లేష్ యాదవ్, రాంపల్లి కృష్ణ గౌడ్, పట్టా పారిజాత శంకర్ బాబు, పాశం శివానంద్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కంచి మల్లయ్య, ఎంపీ ఓ అనురాధ దేవి పాల్గొన్నారు. మండలంలోని 34 గ్రామపంచాయతీలలో ఆ యా గ్రామాల సర్పంచ్ లు జెండాను ఆవిష్కరించి, మాట్లాడారు. నాగిరెడ్డిపల్లి గ్రామంలో జక్కా కవిత రాఘవేందర్ రెడ్డి, తాజ్పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సురేష్, బిఆర్ఎస్ గ్రామ శాఖ, యువజన సంఘం ఆధ్వర్యంలో ర్యాకల శ్రీనివాస్, వడాయి గూడెం గ్రామంలో గుండు మనిష్ కుమార్ గౌడ్, మన్నె వారి పంపు గ్రామంలో బోయిని పాండు, జమాపురం గ్రామంలో పసల జ్యోతి అమృతయ్య సిరివెనీకుంట గ్రామంలో పడాల అనిత వెంకటేష్, నమాత్ పల్లి గ్రామంలో ఎల్లంల శాలిని,తుక్కాపురం గ్రామంలో నోముల పద్మ, గౌస్ నగర్ లో ఈర్ల పుష్పమ్మ, బండసోమారంలో నానం పద్మ, వీరవల్లిలో తంగళ్ళపల్లి కల్పన, చీమలకొండలో జీలుగు కవిత, ముస్తాల పెల్లిలో గంటపాక యాదగిరి, గంగసాని పెల్లిలో రాంపల్లి నాగేష్, ముత్తిరెడ్డిగూడెంలో మాకోలు సత్యం, బస్వాపురంలో కస్తూరి మంజుల, తిమ్మాపురంలో పిన్నమ లత, వడపర్తి గ్రామంలో ఎలిమినేటి కృష్ణారెడ్డి, చదువు పట్ల గ్రామంలో చిన్నం పాండు, బొల్లెపల్లి గ్రామంలో బుచ్చిరెడ్డి తో పాటుగా వివిధ గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు జాతీయ జెండాలను ఆవిష్కరించి, ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. అసంత దినోత్సవం సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను గుర్తు చేశారు. మహనీయుల ఆశయాల కోసం కృషి చేయాలని, మహనీయులు త్యాగాలు వెలకట్టలేని వారి త్యాగాలను కొనియాడారు.

భువనగిరి : పట్టణంలో క్లబ్ సీనియర్ గౌర సభ్యుల పోతంశెట్టి చంద్రపాల్ చే జండా ఆవిష్కరణ చేశారు .ఈ కార్యక్రమంలో సీనియర్ ఆర్ సుదర్శన్ రెడ్డి, పోకల యాదగిరి, బజరంగ్ ప్రసాద్ రావు, సాదు విజయకుమార్ మాజీ మున్సిపల్ చైర్మెన్ పెంట నరసింహ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ నువ్వుల కృష్ణ కాలేర్ వినోద్ బిస్కుంట సత్యనారాయణ తునికి విజయ్ సాధు సత్యనారాయణ ఊట్కూరు శశికాంత్ గౌడ్, గోరింకల శీను, నీలం రమేష్, మాయ శివాజీ, బెండ శివకుమార్ పాల్గొన్నారు .శబరి యూత్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో శాగంటి నరసింహ, ఏలూరు బిక్షపతి, మారగాని సంతు, గుర్రాల మల్లేష్, చిరంజీవి బాలకృష్ణ,ఏలూరి పూర్ణచందర్, మంద బాబు, మంద నర్సింగ్ రావు, మంద సతీష్, గుర్రాల నాగరాజు,సామల రాజు, పెంట వంశీ, పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని జగదేపూర్ చౌరస్తా వద్ద జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్. పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ . మాజీ భువనగిరి కాంగ్రెస్ ఇంచార్జ్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్ . మహిళ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ కౌన్సిలర్లు కైరం కొండ వెంకటేష్, వడిచర్ల కృష్ణ యాదవ్, ఎండి నజీమా సలావుద్దీన్, తదితరులు పాల్గొన్నారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవ్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో తంగెళ్ల పల్లి రవి కుమార్.పోతంశేట్టి వెంకటేశ్వర్లు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్ పాల్గొన్నారు. కొత్త బస్టాండ్ ఎదురుగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి టాటా మ్యాజిక్ డ్రైవర్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) జాతీయ జెండాను పట్టణ ఇన్స్పెక్టర్ సుధీర్ కృష్ణ ఆవిష్కరించారు. జగజీవన్ రామ్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జండా ఆవిష్కరణ లో భాగంగా శివ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ జాతీయ జండా ను ఆవిష్కరణ చేశారు. హైదరాబాద్ చౌరస్తా వద్ద జై బీమ్ అటు యూనియన్ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీజేపీఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్రావు ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. తదుపరి తిరంగి జెండా ఊపుతూ బైక్ ర్యాలీ ప్రారంభించారు . ఈ కార్య క్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతం శెట్టి రవీందర్ ,పాశం భాస్కర్, గూడూరు నారాయణ రెడ్డి రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి నార్ల నర్సింగ్ రావు, పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి.

77 వ భారత స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి స్థానిక భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు ఆనంతరం జిల్లా గ్రంథాలయ కార్యాలయం, పి ఎస్ సి ఎస్ భువనగిరి , వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం , భువనగిరి మున్సిపల్ కార్యాలయం, ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ హాల్ కార్యాలయాల్లో పాల్గొని జెండా వందనము చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన అంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, నాయకులు ఇటబోయిన గోపాల్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ సత్యంకు ప్రశంసా పత్రం

నవతెలంగాణ -వలిగొండ రూరల్

వలిగొండ, పోచంపల్లి మండలాలలో ఇంటలిజెన్స్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఉప్పునూతల సత్యం కు ఉత్తమ సేవలు అందించినందుకు గాను 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పోలీస్ సేవా ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి,ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భముగా సత్యం ను స్థానిక ఎస్సై ప్రభాకంఅభినందించారు.

చేతి కర్రలు పంపిణీ

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని శర్బనాపురం గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ గడ్డమీది నరేష్ ఆధ్వర్యంలో ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి ఫౌండేషన్ సహకారంతో వృద్ధులకు 60 చేతి కర్రలను ఫౌండేషన్ చైర్మన్ ఆరుట్ల సుశీల దేవి మంగళవారం అందజేశారు .ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు సుధ గాని సతరాజయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ ,మాజీ ఉపసర్పంచ్ సత్తయ్య ,వార్డు సభ్యులు మద్దెల భాగ్యలక్ష్మి ,నాయకులు సారయ్య , బాబు ,ఉప్పలయ్య ,జాంగిర్ ,యాదగిరి, రామచందర్ పాల్గొన్నారు.

మోటకొండూరు : అమ్మనబోలు గ్రామంలో వృద్ధులకు , వికలాంగులకు చేతి కర్రలు పంపిణీ, యువతకు వాలి బాల్ కిట్‌ను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిరిపురం నర్మద,ఉప సర్పంచ్ నరేందర్ ,ఎంపీటీసీ పోలేపల్లి జ్యోతి లక్ష్మీ స్వామి,సింగిల్ విండో డైరెక్టర్ బీస కృష్ణంరాజు,యువ కవి బైరపాక స్వామి తదితరులు పాల్గొన్నారు.

బెల్టులు పంపిణీ

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని న్యూబంజారాహిల్స్, ఎల్లప్పకుంట ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు రాగిజావ త్రాగడానికి హ్యాండిల్ తో కూడిన స్టీల్ మగ్ లను, పరీక్ష ప్యాడ్లను, టై బెల్టు లను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దాత సర్పంచ్ ధారావత్ భిక్షం నాయక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యాల వినోద్, గుండు ఆంజనేయులు, ఎస్ఎంసి చైర్మన్ బాదావత్ రమేష్, ఉపసర్పంచ్ గుగులోత్ రవి, ఉపాధ్యాయురాలు పాపని, వాణి, వార్డు సభ్యులు హుస్సేన్, నీలమ్మ పాల్గొన్నారు.

ఉద్యమ కారులకు నెలకు రూ.25 వేల పెన్షన్ ఇవ్వాలి

నవ తెలంగాణ-మోత్కూరు

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తొలి, మలిదశ ఉద్యమకారులకు నెలకు రూ.25 వేల పెన్షన్ ఇవ్వాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణ మలిదశ తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్ చారి 36వ జయంతి సందర్భంగా మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని చెరువు కట్ట చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం మలి, తొలి దశ ఉద్యమంలో విద్యార్థులు, యువత, వ్యాపారులు, ప్రజలు ఉద్యోగాలు, ఆస్తులను పోగొట్టుకుని ఎంతో నష్టపోయారని, జేఏసీ పిలుపుతో నిత్యం పోరాట కార్యక్రమాల్లో పాల్గొన్నారని, ఉద్యమకారులను గుర్తించి పెన్షన్ అమలు చేయాలన్నారు. తెలంగాణ కల సాకారం కోసం శ్రీకాంత్ చారీ ప్రాణత్యాగం చేశాడని, అతని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ఎన్ పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, నియోజకవర్గ ప్రధానకార్యదర్శి నోముల రమేష్ నాయకులు పురుగుల రవి, ఏర్పుల అనంతయ్య, పురుగులమారయ్య, బోడ రవి, పురుగుల సోమన్న, నరేష్, బాలయ్య, అంజయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్గొండ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో పార్లమెంట్ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్ రెడ్డి జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల మధుసూదన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు, దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ పస్కుల కృష్ణయ్య, నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎల్ వి.యాదవ్, పార్లమెంట్ అధికార ప్రతినిధి కూరెళ్ల విజయ్ కుమార్, పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి ఆకునూరి సత్యనారాయణ, పార్లమెంట్ కార్యదర్శి కుకూడాలా శ్రీను, నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, తిప్పర్తి మండల అధ్యక్షులు దొంతినేని నర్సింహా రావు, పి.ఏ.పల్లి మండల ప్రధాన కార్యదర్శి నీలా సీతారాములు, కనగల్ మండల ప్రధాన కార్యదర్శి మహేశ్వరం గోపాల్, ఎం . ఏ . రఫిక్, కాంచనపల్లి క్రాంతి కుమార్, చలపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నీలగిరి డిగ్రీ కళాశాలలో..

77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలోని నీలగిరి డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మారం నాగేందర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాధ్యతతో దేశ సమైక్యతకు, దేశ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పీ. మధుసూదన్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో...

జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్ బొడ్డుపల్లి లక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ కార్యాలయంలో...

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను బహుజన్ సమాజ్ పార్టీ నల్లగొండ జిల్లా పార్టీ కార్యాలయలో ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పూదరి సైదులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎందుకు సీఎం కావాలి అనే కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కన్వీనర్ నిర్మల, జిల్లా ఇన్చార్జ్ పంబాల అనిల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తుల కాన్సిరాం, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒంటెపాక యాదగిరి, జిల్లా మహిళా కన్వీనర్లు పోకల ఎలిజబెత్, గోష్కొండ కవిత, జిల్లా మైనారిటీ సెల్ కన్వీనర్ చాంద్ పాష, నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు దున్న లింగస్వామి, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సూరారం రాంప్రసాద్, పట్టణ అధ్యక్షులు బొజ్జ నరసింహ, అసెంబ్లీ మైనారిటీ సెల్ కన్వీనర్ సయ్యద్ సద్దాం, కో కన్వీనర్ రషీద్, మండల, సెక్టార్, బూత్ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ కార్యాలయంలో....

సిపిఐ జిల్లా కార్యాలయంలో 77 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,లోడంగి శ్రవణ్ కుమార్,కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, పట్టణ కార్యదర్శి గదెపాక రమేష్,సిపిఐ నాయకులు ముండ్ల ముత్యాలు, విశ్వనాధులు లెనిన్, యూసుఫ్, మదర్, జిల్లా యాదయ్య, జామిర్ తదితరులు ఉన్నారు.

ఎన్జీలో డ్రోన్ ద్వారా జాతీయ పతాకావిష్కరణ...

77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాలలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రవి ప్రసాద్ కళాశాల గ్రౌండ్ నందు జాతీయ జెండాను డ్రోన్ ద్వారా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని భౌతిక శాస్త్ర విభాగం వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గన శ్యామ్ పాల్గొని మాట్లాడారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమం విద్యార్థులకు దేశభక్తిని పెంపొందించడంతోపాటు డ్రోన్ యెడల సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడానికి ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విద్యార్థులు అధ్యాపకులు ఎంతో ఆసక్తితో గమనించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు



నీలగిరి డిగ్రీ కళాశాలలో..

పాల్గొన్నారు.

నాంపల్లి : 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నాంపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దేవా సింగ్, నాంపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ కుంభం విజయ కృష్ణారెడ్డి, పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ లచ్చిరెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ప్రత్యేక అధికారి డి విజయశ్రీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ఓ నారాయణ, నాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కే సంజీవరావు, పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి గురువా రావు, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీల వద్దా ప్రజా ప్రతినిధులు పాల్గొని జాతీయ జెండాలను ఎగరవేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ రవిశేఖర్ పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని ఎన్ఎంఎంఎస్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ప్రభుత్వం విద్యార్థులకు ఇస్తున్న రాగి జావా తీసుకోవడానికి 200 మంది విద్యార్థులకు గ్లాసులను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమాలలో నాంపల్లి జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు పూల వెంకటయ్య ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షురాలు మొగుదాల పార్వతమ్మ, నాంపల్లి ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ఎస్.కె అస్రాబీ చాంద్ పాషా, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషు కుమార్, ప్రభుత్వ వైద్యులు సయ్యద్ ఇక్బాల్, పుర ప్రముఖులు ఎదుళ్ళ రాములు, గాదెపాక రమేష్, ఈద శేఖర్, గంజి సంజీవ, గౌరు కిరణ్, ఎదుళ్ళ పృద్వి, గాదెపాక వేదాద్రి, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మర్రిగూడ మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు,పార్టీ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు,గ్రామ పంచాయతీలలో మంగళవారం 76 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మర్రిగూడ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో మహేందర్ రెడ్డి, పోలీస్ స్టేషన్ సీఐ నవీన్ కుమార్,ఆయా కార్యాలయాలలో సంబంధిత నాయకులు, అధికారులు జెండా ఆవిష్కరణ చేశారు.స్వాతంత్ర వేడుకలో భాగంగా తాసిల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుడు పొనుగోటి మాధవరావును అధికారులు,ప్రజాప్రతినిధులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి,ఎస్సై రంగారెడ్డి,ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు,పోలీస్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పార్టీ కార్యాలయాల్లో వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : చిట్యాల పట్టణంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ దశరథ, మార్కెట్ చైర్మన్ ఆది మల్లయ్య, ఎంపీపీ సునీత వెంకటేశం గౌడ్ ఆయా కార్యాలయాల ముందు జెండాను ఎగురవేశారు. పోలీస్ స్టేషన్ వద్ద సీఐ మహేశ్ తో కలిసి ఎస్ఐ రవి జెండా ఆవిష్కరించి, చిన్నారులకు నోట్ బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. అలాగే ఎస్బిఐ, కెనరా బ్యాంక్, ఏ పీ జీ వీ బీ ముందు ఆయా బ్రాంచి మేనేజర్లు జెండాను ఎగురవేశారు.

త్రిపురారం : త్రిపురారం తహశీల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ,ప్రాదమిక ఆరోగ్య కేంద్రం ఎంఈఓ ఆఫీస్ ల నందు 77 వ స్వాతంత్ర దినోత్చవ వేడుకలను గణంగా నిర్వహించారు.ఈ కార్యక్రంమం లో ఎంపిపి అనుముల పాండమ్మ,నాయబ్ తాహసీల్దార్ గాదె సైదులు,ఎంఈఓ బాలాజీ నాయక్,డా శంకర్ నాయక్,మర్ల చంద్రారెడ్డి,త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి,ఆర్ఐ సైదులు,ఝాన్సీ,తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్రీరాములు, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సంతోష్ కిరణ్ ,మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ ,వైస్ చైర్మన్ రహత్ అలీ ,కమిషనర్ వెంకటయ్య, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ గిరిబాబు ,పోలీస్ స్టేషన్లో సీఐ నాగభూషణరావు ,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్ ,ఎంపీడీవో శర్మ, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో సెక్రెటరీ మంద కిరణ్ ,చొక్కాయ్య ,స్థానిక ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. రామరాజు, వెలుగు కార్యాలయంలో ఏపీఎం యాదయ్య ,పతాకావిష్కరణ చేశారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కే వెంకటయ్య, శ్రీనివాస్ గౌడ్ ,డాక్టర్ ఏకుల రాజారావు ,బుర్రి వెంకన్న ,నాగయ్య, సైదులు ,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి ,తెలంగాణ పిసిసి ప్రధాన కార్యదర్శి ,మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి ,సిరాజ్ ఖాన్ ,సిపిఐ కార్యాలయంలో రాష్ట్ర నాయకులు పల్లా నరసింహారెడ్డి, కేశవరెడ్డి ,జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నాల గోవర్ధన్ ,బాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు రేబాక, తాటి కోల్ గ్రామపంచాయతీలో సర్పంచ్ ,రాష్ట్ర సర్పంచుల ఫోరం మహిళా అధ్యక్షురాలు జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లెపల్లి :77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం కొండమల్లేపల్లి మండలంలో ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ,ఎంపీడీవో బాలరాజు రెడ్డి, జడ్పిటిసి పసునూరి సరస్వతమ్మ, స్థానిక పోలీస్ స్టేషన్ లో సిఐ రాఘవేందర్ రెడ్డి, ఎస్సై వీరబాబు ,తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రశాంత్, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, రైతు సహకార సంఘం నందు చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, రైతు వేదిక నందు



కొండమల్లెపల్లిలో..

కేసని లింగారెడ్డి ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మంద సత్యనారాయణ, పాలసీతల కేంద్రంలో మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు జెట్టమోని యాదయ్య ఆధ్వర్యంలో మరియు ఆయా గ్రామాల్లో సర్పంచుల ఆధ్వర్యంలో, పట్టణంలో ఉన్నటువంటి పలు ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలో మూడు రంగుల జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ వేడుకల్లో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో, ప్రభుత్వ కార్యాలయంలో పాఠశాలల్లో ఘనంగా 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీలో ఆయా సర్పంచ్లు ,ఎంపీడీవో ఆఫీస్‌లో ఎంపీపీ, పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జండా ఆవిష్కరణ చేశారు. పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో విజేత అయినటువంటి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు చేశారు. అనంతరం ముఖ్య అతిథులుగా పాల్గొన్న వ్యక్తులు స్వతంత్ర దినోత్సవ వేడుకల గురించి ఉపన్యాసాలు ఇచ్చారు.

కేతపల్లి: స్వతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలోని వివిధ గ్రామాలలో, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, పరిశ్రమంలోనూ, స్వచ్ఛంద సంస్థలలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఎన్ మధుసూదన్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పెరుమాల శేఖర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అర్చన, పశు వైద్య అధికారి నవజీవన్, పి ఏసిఎస్ కేంద్రంలో చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచులు పాఠశాలల్లో ప్రధాన ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా పలువురు నాయకులు స్వాతంత్ర సమరయోధులను, త్యాగాలను స్మరించుకున్నారు. మిఠాయిలు స్వీట్లు పంచుకున్నారు.ఈఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బొప్పని స్వర్ణలత వివిధ రాజకీయ పార్టీల నేతలు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పలువురు ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయలలో తోపాటు పలు సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, జెడ్పిటిసి తరాల బలరాములు,తహసిల్దార్ డి.స్వప్న ఎంపీడీవో పోరెల్ల సునీత, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పాలడుగు హరికృష్ణ వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ ,ఎంపీఓ అత్తర్ ఫర్వేజ్, సూపరిండెంట్ చలపతి, ఏపీఎం వినోద ఏపీవో రామ్మోహన్, ఆర్ ఐ కుమార్ రెడ్డి ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

నార్కట్‌పల్లి : భారత స్వతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో పాఠశాలలో, కళాశాలలో, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి, తాసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జ్ తహసిల్దార్ రాగ్యా నాయక్, సంఘమిత్ర భవన్ లో, ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీ ఒ యాదయ్య, పంచాయతీరాజ్ డి కార్యాలయంలో డి ఈ విష్ణువర్ధన్ రావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి రామకృష్ణ, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సైదా బాబు, వ్యవసాయ సబ్ మార్కెట్ కార్యాలయంలో చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరు శంకర్, ఆర్టీసీ బస్ డిపోలో డిపో మేనేజర్ వెంకటమ్మ, వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి గిరి ప్రసాద్, పశువైద్య కళాశాలలో, వైద్యాధికారి ఆంగోతు రవి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కవిత, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ఎండి ఇస్మాయిల్, జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కర్ణాకర్ రెడ్డి ఎంపిటిసిలు పుల్లెంల ముత్తయ్య దుబ్బాక పావని శ్రీధర్ చెరువుగట్టు ఎంపిటిసి మేకల రాజిరెడ్డి బొక్క కనకమ్మ భూపాల్ రెడ్డి ఉంద్రా భాగ్యమ్మ లింగారెడ్డి పాశం శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో గుండెగోని యాదగిరి గౌడ్, సిపిఐఎం నాయకులు చింతపల్లి బయన్న దండు రవి పుల్లెంల అచ్చాలు, తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో మంగళవారం రోజు మన దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పోకల శ్రీ విద్యా రాజు ఎంపీడీవో జితేందర్ రెడ్డి, మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఎస్.కె జమీదుద్దీన్,పోలీస్ కార్యాలయంలో ఎస్సై నరేష్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి ఘనంగా జెండా పండుగ వేడుకలను నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శివశంకర్ ఆర్ఐ అత్తర్ అలీ, ఏపీవో శ్రీనివాస్ రెడ్డి, ఏఎస్ఐ బండి గిరి, జాఫర్, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

వేములపల్లి : మండలంలో 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని గ్రామ పంచాయతీలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై విజయ్ కుమార్ ,తాసిల్దార్ కార్యాలయంలో శ్రీనివాస శాస్త్రి ,పిఎసిఎస్ లో రాములు గౌడ్, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీలలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-అర్వపల్లి
మండల కేంద్రంలో, వివిధ గ్రామాల్లో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలను పాఠశాలలను ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్నినిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్, పి ఎ సి ఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి , తిమ్మాపురం పిఎసిఎస్సి చైర్మన్ మారిపెద్ది మంగమ్మ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ అంజిరెడ్డి, విద్యుత్ కార్యాలయంలో ఏ ఈ శ్రీకాంత్ ప్రాథమిక వైద్యశాలలో సిహెచ్ ఓ చరణ్, పశు వైద్యాధికారి డాక్టర్ అర్జున్ వ్యవసాయ అధికారి కార్యాలయంలో శశిధర్ రెడ్డి. సత్యం ఏపిఎం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుండ గాని సోమేశ్ గౌడ్ మన్నె లక్ష్మీ నరసయ్య యాదవ్ ఎంపీటీసీలు పి ఎస్ ఎస్ సి డైరెక్టర్లు సీఈవో రామస్వామి ఏపీఎం మల్లేష్ వివిధ శాఖలకు చెందిన అధికారులు ఆర్ ఐ లు కరుణాకర్ జలంధర్ వెంకటేశ్వర్లు రాజు వివిధ శాఖలకు చెందిన అధికారులు అనధికారులు ప్రజలు పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థుల ప్రత్యేక ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు భరతమాత మహాత్మా గాంధీ అంబేద్కర్ సుభాష్ చంద్రబోస్ వేషధారణలో నిర్వహించారు.

విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్చర్మన్ మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మారిపేద్ది శ్రీనివాస్ గౌడ్ ఐదుగురు విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చాంప్లా నాయక్ ,ఎస్ఎంసి చైర్మన్ లింగమూర్తి గౌడ్, పి ఈ టి సైదులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్దిరాల : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల తో పాటు వివిధ గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం స్వతంత్రవేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రము లో నీ తహసీల్దార్ కార్యాలయంలో ఆమీన్ సింగ్,ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న,స్థానిక పోలీస్ స్టేషన్లో %వాక్మీ% రవీందర్ నాయక్,రైతు వేదికలో వ్యవసాయ అధికారి వికాస్ పాటిల్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రైతు బంధు సమితి అధ్యక్షుడు %బాబా% రజాక్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మండల అధ్యక్షలు అవిలమల్లు,బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సాగర్,బైక్ మెకానిక్ సంఘము మండల అధ్యక్షుడు బెజ్జంకి లింగారెడ్డి,వివిధ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లు జాతీయ జెండా వేగరేసి స్వీట్లు పంపిణీ చేశారు.

చివ్వేంల :స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దారావత్ కుమారి బాబు నాయక్, తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ రంగారావు, పి ఏ సి ఎస్ కార్యాలయంలో వైస్ చైర్మన్ కుర్ర సైదులు జాతీయ పతాకాన్ని ఎగురవేసిన మాట్లాడారు. అదేవిధంగా మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు మండల వ్యాప్తంగా వాడవాడలలో జాతీయ పతాకాలను ఎగురవేసి అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తున్నారు.పలు కార్యక్రమాలలో ఎంపీడీవో లక్ష్మి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్ రెడ్డి, పి ఆర్ ఏ ఈ లింగ నాయక్, ఎంపీ ఓ గోపి, మండల వ్యవసాయ అధికారి ఆశాకుమారి, డిప్యూటీ తహసీల్దార్ ఝాన్సీ ,ఏపీఓ నాగయ్య, ఏపీఎం రాంబాబు, బి ఆర్ఎస్ నాయకులు ధరావత్ బాబు నాయక్, పి ఏ సి ఎస్ కార్యదర్శి జూలకంటి శ్యాంసుందర్ రెడ్డి,ఎల్క కృష్ణా రెడ్డి,ఆర్ ఐ రామారావు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు,వివిధ పార్టీల నాయకులు,పోలీసులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు ఎస్: మండల కేంద్రంలో నీ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ వెంకటరెడ్డి తహసీల్దార్ కార్యాలయం లో కృష్ణయ్య మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి ఏఓ కార్యాలయం లో ఏఓ దివ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్సూర్ నాయక్, డిప్యూటీ తహసీల్దార్ పుష్ప, సర్వేయర్ వెంకటేశ్వర్లు, ఆర్ ఐ అంజయ్య , సుపర్డెంట్ దయాకర్ రెడ్డి,



స్వామి వివిధ శాఖ ల అధికారులు పాల్గొన్నారు.

నూతనకల్ : స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాసరావు పిఏసిఎస్ లో చైర్మన్ కనకటి వెంకన్న పోలీస్ స్టేషన్ లో ఎస్సై నరేష్ మండల విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి రాముల నాయక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఆశ్రిత రెడ్డి ,పశు వైద్యశాలలో డాక్టర్ రవి వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో మురళి బిఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య పారా మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ నాగుల్ మీరా నాగార్జున హై స్కూల్లో కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ విజయ మేరీ హై స్కూల్ లో ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ అన్ని గ్రామాల కార్యాలయంలో సర్పంచులు ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వివిధ కుల సంఘాల అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, స్థానిక ఎంపీటీసీ పన్నాల రమ మల్లారెడ్డి స్థానిక సర్పంచ్ తీగల కరుణాశ్రీ గిరిధర్ రెడ్డి ఎంపీడీవో ఇందిరా పి ఆర్ ఏ లావణ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పన్నాల మల్లారెడ్డి , పన్నాల సైదిరెడ్డి గౌడ్ బద్దం వెంకటరెడ్డి, ప్రశాంత్ రెడ్డి సురకంటి చంద్రారెడ్డి, గోరుగంటి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండలంలోని వివిధ గ్రామాలలో , మండల కేంద్రంలోని వివిధ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ పోతరాజు రజిని రాజశేఖర్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్, తాసిల్దార్ కార్యాలయంలో రమణారెడ్డి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్నేహలత, ఎంఈఓ కార్యాలయంలో శాంతయ్య, ప్రాథమిక సహకార సంఘంలో చంద్రశేఖర్, వ్యవసాయ శాఖలో వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సంకేపల్లి రఘునందన్ రెడ్డి, పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ జగన్మోహన్ రెడ్డి, బిజెపి పార్టీ కార్యాలయంలో కడియం రామచంద్రయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యాధికారి వందన,లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, కిరాణా మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుండా భాస్కర్ వివిధ పాఠశాలలలో గవర్నమెంట్ మరియు ప్రైవేట్ ఫాతిమా, వశిష్ట, మోడల్ స్కూల్ లో త్రివర్ణ పతాకావిష్కరణ గావించి మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలితమే స్వాతంత్ర దినోత్సవం అని, నేడు దేశ ప్రజలు స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నారంటే దానికి ఎంతోమంది అమరుల త్యాగం ఉన్నదని వారి త్యాగం ఎన్నటికీ మరువ వద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉపాధ్యాయులు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మోతే : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు పాఠశాలల్లో మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మువ్వెన్నెల జెండాను ఎగరవేశారు ఈ వేడుకల్లో ఎంపీపీ ముప్పాని ఆశా శ్రీకాంత్ రెడ్డి తాసిల్దార్ ఎన్ టి ప్రకాష్ రావు ఎంపీడీవో వెంకటాచారి డిప్యూటీ తాసిల్దార్ సూరయ్య ఎస్సై డేగల వెంకటేశ్వరరావు ఆర్ఐలు మన్సూర్ అల్లి అజయ్ ఎంపీ ఓ హరి సింగ్ నాయక్ ఏపీవో మహేష్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాయాలలో, మండలంలోని అన్ని గ్రామాల గ్రామపంచాయతీ కార్యాలయాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో, వాణిజ్య వ్యాపార సంస్థల్లో జెండా ఎగుర వేసి వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మందడి మహేందర్ రెడ్డి, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, స్థానిక పోలిస్ స్టేషన్ లో ఎస్సై నర్సింగ్ వెంకన్న గౌడ్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో కృష్ణసందీప్, పిఎసిఎస్ కార్యాలయాలలో చైర్మన్ లు వెన్న సీతారాంరెడ్డి, చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, రైతు వేదికల్లో ఏఈవోలు సంధ్య, గోపి, మనోజ్, పంచాయతీ కార్యాలయంలో తురీముల శ్వేతసురేష్, కస్తూర్బా ఆశ్రమ పాఠశాలల్లో ఏఎస్వో ఆసియా జబీన్, పీహెచ్సీలో డాక్టర్ స్రవంతి, ఆయా కార్యాలయాల్లో ఆయా కార్యాలయాల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, ఎంపీవో దొడ్డి నరేష్, ఏపీఎం అజయ్, ఏపిఓ రవి, ఆర్ఐలు సుందరి మట్టయ్య, దైద స్వప్న, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వావిళ్ళ రమేష్ గౌడ్, నాయకులు కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, తూముల ఇంద్రసేనారావు, అనంతుల శ్రీనివాస్, పొదిల నాగార్జున, తూముల సాయి, ఒగ్గు గోపి, ఆయా గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు
మండలం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు భీంపంగి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా నియోజకవర్గ అధ్యక్షులు స్టాలిన్, మండల ఇంచార్జి రణపంగ శ్రవణ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మండలం ప్రధాన కార్యదర్శి కొండమీది బుచ్చిబాబు, మండల నాయకులు రాజేష్, వినయ్, మహేష్, రాజు, వేణు ,గోపి, భరత్, రఘు తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవాన్ని మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు బాపూజీ శాఖా గ్రంథాలయంలో చైర్మన్ అంబాల వెంకటి పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ అలస కాని జనార్ధన్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ కోడారు వెంకటేశ్వర్లు పశు వైద్యశాలలో డాక్టర్ వీరారెడ్డి పోలీస్ స్టేషన్లో ఎస్సై మండల ఏవో కార్యాలయంలో శ్రీధర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వి సరిత జండాలను ఎగురవేసి ఘనంగా నిర్వహించుకున్నారు.

మునగాల : మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు జాతీయ జండాలను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దారు జవహార్ లాల్‌నాయక్, ఎం పిపి ఎలకా బిందు,మునగాల సర్పంచ్ చింతకాయల ఉపేందర్, సీనియర్ సిటి జన్ సంఘం మండల అద్యక్షులు ఆరె రామ కృష్ణా రెడ్డి, మోడల్ స్కూల్ ప్రి న్సిపాల్ సాయి ఈశ్వరి,వ్యవసాయ అ ధికారి బాణోత్ అనిల్ కుమార్, గ్రంధా లయ అధికారిణి లలితాదేవి, కొక్కిరేణి ఆకుపాముల, మునగాల తాడువాయి పిఏసిఎస్ చైర్మన్లు చందా చందయ్య, వల్లపురెడ్డి రామిరెడ్డి, కందిబండ సత్య నారాయణ, తొగరు సీతారాములు పా ల్గొన్నారు.

నాగారం : స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ కూరం మనీ వెంకన్నతహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బ్రమ్మయ్య, నాగారం పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ శివశంకర్, పంచాయతీరాజ్ కార్యాలయంలో డిఈ కొండయ్య,వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏఓ గణేష్,విద్యుత్ కార్యాలయంలో ఏఈ మహేందర్ నాథ్, మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం శోభ,ప్రాథమిక బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కల్లెట్లపల్లి ఉప్పలయ్య,ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంచినీళ్ల మహేందర్, ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాశం మధుసూదన్ రెడ్డి అదేవిధంగా వివిధ గ్రామపంచాయతీలో సర్పంచులు,అధ్యక్షులు,జాతీయ జెండాను ఎగరేసి మిఠాలను పంచారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రంలోని ఆయా కార్యాలయంలో పంద్రాగస్టు 76వ వేడుకలను అధికారులు, నాయకులు కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు.

చింతలపాలెం : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ లో ఎస్సై హరీష్ రెడ్డి, మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఎంపిపి కొత్తమద్ది వెంకటరెడ్డి, తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ సురేందర్ రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏఈ రియాజ్, చింతలపాలెం గ్రామపంచాయతీ లో సర్పంచు షేక్ ఆయేషా అమీర్ సాహెబ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ రంగాచారి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రదానోపాధ్యాయుడు నారాయణ రావు, ఆయా గ్రామపంచాయతీలలో సర్పంచులు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాల యంలో ఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్, మండల రెవిన్యూ కార్యాలయంలో తహసిల్దార్ కవిత, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ వెంకటరెడ్డితో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్.కె యాకూబ్ పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో సంబంధిత అధికారులు జాతీయజెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు నోటుపుస్తకాలను, స్వీట్లు, పండ్లు ప పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి శైలజరవీందర్రెడ్డి, ఎంపిడివో వనం, ఏపివో సురేష్ తో పాటు వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపిటిసిలు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరక్టర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రమైన గరిడేపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హరితహారం కార్యక్రమాన్ని మంగళ నిర్వహించారు. ఉపాధి సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కల కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. దీంతో పాటు కస్తూర్బా పాఠశాలలో కూడా మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచు త్రిపురం సీతారాంరెడ్డి, ఏపివో సురేష్, ఉపసర్పంచు షేక్ సైదాబీరాజ్ మహ్మద్, హెడ్మాన సత్యనారాయణరెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత, కొలిపాక నారాయణ, కానుగు మేకపోతుల శ్రీనివాస్, బొంత వెంకటరెడ్డి, రావులు వెంకన్న, కొంపెల్లి కృష్ణశాస్త్రి, ఎడవెల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు, వివిధ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కొండేటి మల్లయ్య, టీపిసిసి మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్, పి ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు నూనె వెంకటస్వామి, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి యాతాకుల అంజయ్య, జెడ్పిటిసి మాదా ధనలక్ష్మి నగేష్ గౌడ్, ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పల్లె కళ్యాణి, తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ వరప్రసాద్, వ్యవసాయ కార్యాలయం వద్ద మండల వ్యవసాయ అధికారి పర్సనబోయిన మల్లేష్, స్థానిక సన్ షైన్ స్కూల్ లో కరస్పాండెంట్ కోడి వెంకన్న, గాంధీజీ విద్యాలయంలో కరస్పాండెంట్ డా. కోడి శ్రీనివాసులు, గీతా విద్యాలయంలో కరస్పాండెంట్ పోలోజు నరసింహ చారి, పోలీస్ స్టేషన్లో సీఐ వెంకటయ్య, ఎస్సై సురేష్, గ్రంథాలయం వద్ద చైర్ పర్సన్ తేలు కుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, ప్రభుత్వ స్కూల్లో, హాస్టల్లో శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల్లో జాతీయ జెండాను ఘనంగా ఎగరవేశారు. విద్యార్థులచే ర్యాలీ తీసుకుంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ లో 77 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఏర్పాటు చేసిన ప్రత్యేక జెండావిష్కరణ కార్యక్రమంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా నందికొండ మున్సిపాలిటీలో కార్యాలయంలో చైర్పర్సన్ అనూష రెడ్డి,కమిస్నర్ వీరారెడ్డి,విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ లో సి.ఐ బిసన్న,ఎస్.ఐ సంపత్ గౌడ్,ఐ.పి.ఎస్ స్కూల్ లో ప్రిన్సిపాల్ జాన్వేష్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బిఅరెస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, వైస్ చైర్మన్ మంద రఘువీర్,కౌన్సిలర్లు మంగ్త నాయక్,రమేష్ జి,శిరీష మోహన్ నాయక్,నిమ్మల ఇందిరా,ఆదాసు నాగరాణి విక్రమ్,బిఅరెస్ నాయకులు మోహన్ నాయక్,మరియు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు మెటీరియల్స్ పంపిణీ

నవతెలంగాణ-మర్రిగూడ

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తను ప్రాథమిక విద్యను అభ్యసించిన మర్రిగూడ మండలం రాంరెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం మర్రిగూడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బేత వెంకటేష్‌యాదవ్ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్, పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మర్రిగూడ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముద్దం నరసింహ గౌడ్,రాంరెడ్డి పల్లి యూత్ అధ్యక్షులు నక్క కిరణ్, గ్రామశాఖ అధ్యక్షులు కారింగు నరసింహ, మాధగోని కృష్ణయ్య,సుధాకర్ రావు,కారింగు దేవేందర్, సిరిపంగి శ్రీను, కొట్టం శ్రీను, నజీర్, ఖదీర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ, బుధుని విగ్రహాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ పట్టణంలోని 16 వార్డు గాంధీ బజార్ లో రూ.12లక్షలతో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ, బుధుని విగ్రహాలను మంగళవారం దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు పట్టణ సుందరీకరణలో భాగంగా గాంధీ బజార్ చౌరస్తాలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆల్లంపల్లి నర్సింహ, మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య , ఏ ఈ రాజు , పొన్నబోయిన సైదులు,విరమోని అంజి గౌడ్,ముడవత్ జయప్రకాష్ నారాయణ, మహమ్మద్ రైస్, పానుగంటి మల్లయ్య, దొడ్డి వెంకటేశ్వర్లు ,కర్నాటి పురుషోత్తం ,నీలా పాండవయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-మర్రిగూడ

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఏఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏడవ తరగతి ఉత్తీర్ణతలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన స్కూల్ టాపర్‌కు 2,500 రూపాయలు, ఉత్తమ ప్రతిభతో పాటు క్రమశిక్షణ కనబరిచిన విద్యార్థికి 2,000 రూపాయల నగదు బహుమతి, అదేవిధంగా ఇతర విద్యార్థులకు టిఫిన్ బాక్స్, ప్లేట్స్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు ఏర్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ నిరుపేద బాలబాలికలకు, చదువుకోడానికి స్తోమత లేని విద్యార్థులకు,కొడుకులు బిడ్డలు పట్టించుకోని వృద్ధులకు ఏఎన్ఆర్ ఫౌండేషన్ తగిన సహాయ సహకారాలు అందజేస్తుందన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి తమ పాఠశాలలో చదివే విద్యార్థులకు 2024 జనవరి 26 వేడుకలో భాగంగా స్కూల్ బ్యాగ్స్, షుజ్, టై ,బెల్ట్ అందజేయాలని కోరగా తమ ఫౌండేషన్ చైర్మన్ తో చర్చించి ఇప్పించేటట్టు చూస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సర్పంచ్ పాక నగేష్ యాదవ్, పాఠశాల చైర్మన్ గుండెపురి శ్రీను, ప్రధానోపాధ్యాయులు యాదగిరి,ఏఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు నగదు పురస్కారం అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

మండలంలోని జప్తివీరప్పగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన పేద విద్యార్థులకు తన తండ్రి పేలపోలు అచ్చయ్య జ్ఞాపకార్థంగా కుమారుడు పేలపోలు సైదయ్య నగదు పురస్కారాన్ని అందజేశారు. ఎస్కే.సమీరాకు రూ. 8 వేలు, ధనావత్ చందనకు 4 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వంకాయలపాటి రత్నకుమారి, చలపతిరావు, ఉపసర్పంచ్ చిలుముల మట్టమ్మ, పేలపోలు సైదయ్య , పేలపోలు శ్రీనివాస్ ,మానం శ్రీనివాస్ రావు, చిన్న పిచ్చయ్య, తులారం సింగ్, నాగుల్, మీరా ,సత్యనారాయణ, లింగయ్య, ఉదయ్, మోహన్, సైదా, లక్ష్మయ్య, సతీష్ ,శ్రీకాంత్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



ఉత్తమ సర్పంచిగా వెంకటరమణచౌదరి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మండలంలోని శ్రీనివాసనగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బొగవల్లి వెంకటరమణచౌదరి ఉత్తమ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన కార్యక్రమంలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ కర్ణన్ చేతుల మీదుగా వెంకటరమణచౌదరి పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు పురస్కారం లభించడం పట్ల సంతోషంగా ఉందని, గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

ఛీ కొడుతున్న సీటు వదలని ఎంపీపీ

● కొండాపురం ఎంపీటీసీ చేపూరి యాదయ్య

నవతెలంగాణ-చండూరు

చండూర్ మండలంలోని 10 మంది ఎంపీటీసీ సభ్యులు ఎంపీపీని వ్యతిరేకిస్తున్న 9 మంది ఎంపీటీసీ సభ్యులు ఛీ కొడుతున్న ఎంపీపీ సీటు వదలడం లేదని కొండాపురం ఎంపీటీసీ సభ్యుడు చేపూరి యాదయ్య విమర్శించారు. మంగళవారం చండూర్‌లో ఎంపిటిసిల సమావేశం నిర్వహించి అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడారు. చండూర్ మండల ఎంపీపీ పల్లె కళ్యాణిరవికుమార్‌పై మండలం లో 9 మంది ఎంపీటీసీ సభ్యులు లు అవిశ్వాసం పెట్టామని, ఒక్క ఎంపీటీసీ కూడ లేకుండా ప్రజబలం లేని పల్లె కళ్యాణి రవికుమార్‌కు ఎంపీపీగా కొనసాగే నైతిక అర్హత లేదన్నారు. ఎంపీటీసీలతో బలనిరూపణ చేసుకోలేక కోర్టును ఆశ్రయించడం మీ ఓటమికి ఇది నిదర్శనం అన్నారు. నాలుగు సంత్సరాల కాలం లో మీరు ఎంపీపీ కొనసాగి మీరు ఉద్ధరించింది ఏమీ లేదన్నారు.



ఎంపీపీ గా ఈ సంత్సరం కొనసాగి ఏమి ఉద్ధారిద్దామని కోర్టు ను ఆశ్రయించారో సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిటీసీ లు గొరిగె సత్తయ్య, అవ్వరి గీత, చేరుపల్లి భాస్కర్, తిప్పర్తి లక్ష్మమ్మ, పల్లె వెంకన్న, పెండోటి వెంకటమ్మ, కావాలి మంగమ్మ, నాతల వనజలు పాల్గొన్నారు.



సీఐ, ఎస్సైలకు సన్మానం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి మండల సిఐ రాఘవేందర్ రెడ్డికి, ఎస్సై వీరబాబులకు కొండమల్లేపల్లి రెడీమేడ్ మెన్స్ వేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయం నందు సిఐ రాఘవేందర్ రెడ్డికి, ఎస్సై వీరబాబులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెన్స్ వేర్ అసోసియేషన్ సభ్యులు నరేందర్, నరసింహ, కిరణ్ ,రాంబాబు, శేఖర్, మల్లేష్, యాదగిరి, గోవింద, మస్తాన్ అలీ తదితరులు పాల్గొన్నారు.

జీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతుల పంపిణీ

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పులిచర్ల గ్రామంలో జీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గడ్డంపల్లి రవీందర్‌రెడ్డి 77 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా ఉచితంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుదర్శన్,సర్పంచ్ దాసరి సైదమ్మ నాగయ్య, జి ఆర్ ఆర్ ఫౌండేషన్ నియోజకవర్గ అధ్యక్షులు మోర మధు, యాదవ్,గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

చెట్టుపై నుండి పడి గీతకార్మికునికి గాయాలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన కట్టంగూరు బాలయ్య సోమవారం సాయంత్రం తాటి చెట్టుపై నుండి జారి పడడంతో తీవ్ర గాయాలు అయిన సంఘటన చోటుచేసుకుంది. బాలయ్యను చికిత్స నిమిత్తం నల్లగొండలోని ప్రభుత్వ ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. గాయాల పాలైన బాలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు కట్టంగూరు స్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



నాంపల్లి పీహెచ్‌సీలో ముగ్గురికి ఉత్తమ అవార్డులు

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండలంలో వైద్య రంగంలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను నాంపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సయ్యద్ ఇక్బాల్ బెస్ట్ మెడికల్ ఆఫీసర్‌గా, నాంపల్లి సబ్ సెంటర్ నుండి ఉత్తమ ఏఎన్ఎంగా గాదెపాక పుష్ప జాకబ్, ఉత్తమ ఆశ కార్యకర్తగా ఎడుళ్ళ సునీత ఎంపిక చేయబడి ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని పరేడ్ మైదానంలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కర్ణన్ చేతుల మీదుగా అవార్డులను తీసుకున్నారు.

యాదమ్మకు నివాళులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామ మాజీ సర్పంచ్ కావాటి యాదయ్య సతీమణి కావాటి యాదమ్మ అనారోగ్యంతో మంగళవారం మరణించగా వారి మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

డిప్యూటీ తహసీల్దార్ నరేష్‌కు ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-మునుగోడు



స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మునుగోడు మండల డిప్యూటీ తాసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న నేలపట్ల నరేష్ మంగళవారం జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ ఆర్ . వి కర్ణన్ చేతుల మీదుగా ఉత్తమ డిప్యూటీ తాసిల్దార్ గా ప్రశంసపత్రమును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒకరికి ఉన్నతమైన ఫలితం లభిస్తుందని సూచించారు . ఉత్తమ అవార్డుకు ఎంపికైన డిప్యూటీ తాసిల్దార్ కు మండలంలోని ప్రజాప్రతినిధులు అధికారులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

స్వతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో స్వతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హాజరై జెండా ఆవిష్కరణ చేసి జాతీయ గీతాన్ని ఆలపించి మాట్లాడారు. చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సాధన కోసం స్వతంత్ర సమరయోధులు చేసిన త్యాగం చిరస్మరణీయమని అన్నారు . మునుగోడు మండల కేంద్రంతో అన్ని గ్రామాలలోని గ్రామపంచాయతీల కార్యాలయాలలో , ప్రభుత్వ కార్యాలయాల్లో జండా ఆవిష్కరణ చేసి స్వీట్లు పంపిణీ చేశారు .తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ నరేష్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ స్థానిక పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడిఏ ఎల్లయ్య పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మునుగోడు గ్రామపంచాయతీలో సర్పంచ్ మిర్యాల వెంకన్న , జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.

పెద్దవూర : పెద్దవూర మండల కేంద్రం లో మంగళవారం ఆర్య వైశ్యుల ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర వేడుకలను మండల వైశ్య సంఘం అధ్యక్షుడు మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేసి గాంధీచిత్ర పటానికి పూల మాల వేసి వందనం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

బ్యాగులు పంపిణీ

నవ తెలంగాణ- నేరేడుచర్ల

భారత 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నేరేడుచర్ల మండలం, పెంచికల్ దిన్నె ప్రాథమిక పాఠశాలలో సోమవారం గ్రామానికి చెందిన కటుకూరి రంగారెడ్డి తన తండ్రి విశ్రాంత ఉపాధ్యాయులు సోమేశ్వర్‌రెడ్డి జ్ఞాపకార్థం 100 బ్యాగులు పంపిణీచేశారు. అరబండి రామచంద్రయ్య కనకదుర్గ ట్రస్ట్ తరుపున వల్లంశట్ల లచ్చయ్య , అరబండి శ్యాం ప్రసాద్‌చదువుల్లో ప్రతిభ చూపిన 35 మంది విద్యార్థులకు సుమారు 15 వేల రూపాయల నగదు బహుమతులు అందజేశారు. విశ్రాంత ఉపాధ్యాయులునరజాల కుమార్ స్వామి పేరు మీద బెంగళూరులో స్థిరపడిన వారి కుమారుడు నరజాల శ్రీనివాస్ పదవ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన మొదటి ముగ్గురికి నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి సుంకర వాణి శ్రీరామ్మూర్తి, గ్రామ కార్యదర్శి పి. శ్రీనివాస్, గ్రామ పెద్దలు పారేపల్లి సత్యం, అలవాల శ్రీధర్, ఊటుకూరు సైదులు, అలవాల రమేష్, ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ విజయకుమారి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిరికొండ అనిల్ కుమార్, పాల్గొన్నారు.